స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు:- ఎన్. నరోత్తమరెడ్డి ఎం,ఏ

సంపుటి 15 • సంచిక 333 • హైద్రాబాద్ 24-12-62 సోమవారం • 4 పేజీలు 7 నయాపైసలు

మిస్టర్ యూనివర్శిటీ పోటీలు

ఉస్మానియా విశ్వ విద్యాలయానికి ప్రథమ స్థానం

గ్వాలియర్, డిసెం 28

ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన జాబితా 1962 - 63 సంవత్సరానికై ఆలిఖారత విశ్వవిద్యాలయాల అంగసౌష్టవపోటీలో ప్రథమునిగ ఎన్నికయి మిస్టర్ యూనివర్శిటీగా ఎన్నికయినాడు. మైసూర్ విశ్వ విద్యాలయానికి చెందిన గోపాల్ పేథి ద్వితీయునిగాను ఖాలీ పూర్ విశ్వవిద్యాలయ పుణాహారి తృతీయునిగాను ఎన్నికయినారు.

సిలోన్‌కు ఇండియా నుండి రైల్వే టెలిఫోన్ సామాగ్రి

కొలంబో, డిసెం 28

భారత ప్రభుత్వం భారత వాణిజ్య వర్గాల ద్వారా సిలోన్‌కు రైల్వే సామాగ్రి టెలిఫోన్ పరికరాలు, ఇతరవస్తువులు తక్కువ రెట్లింపు పారితోషికానికై సరఫరా చేయగలదు. వీరి నిలువరు. ఈ మిలియన్‌కు ఉంటుంది, ఈ సామాగ్రి సరఫరా ప్రతేడ్లకాలు సాగుతుంది. ఈ సందర్భంగా ఇండియా సిలోన్ పరిశ్రమ ప్రతినిధులు చేతు చర్చలాడుతున్నారు.

భారతజాతి కోల్పోయిన కీర్తి ప్రతిష్ఠల తిరిగి ఆర్జించాలి

ప్రస్తుత సమయంలో సర్దార్ పటేల్ గుణగణాలు

3వ ప్రణాళికలోని విద్యాపథకాల్లో సవరింపులు

రూ.పన్నరకోట్లు మేరకు కోత, రాష్ట్రవిద్యా పథకాలలో మార్పు

న్యూఢిల్లీ, డిసెం 21

మూడవ ప్రణాళిక యొక్క 1963-64 వ సంవత్సరంలో కేంద్రం విద్యా పథకాలపై 25 శాతం తగ్గింపు చేయగలదని ఇందువల్ల రెండున్నర కోట్ల పొదుపు సాధ్యం కాగలదని తెలుస్తున్నది.

వచ్చే సంవత్సరం క్రొత్తగా విశ్వ విద్యాలయాల స్థాపన పదీ జరుగలేదు. అందువల్ల ఢిల్లీలో మరో విశ్వ విద్యాలయాన్ని నెలకొల్పడం ప్రస్తుతానికి వాయిదా పడవచ్చు. భవన నిర్మాణ కార్యక్రమాలన్నీ వాయిదా వేయబడినవి. మూడవ ప్రణాళికలోని విద్యాపథకాలకై జరిగే కోతవల్ల స్కూలర్ షిప్‌లు ఉపాధ్యాయుల వేతనాలపై ఎట్టి ప్రభావం పడలేదు. వచ్చే సంవత్సర విద్యా బడ్జెటులో జాతీయ క్రమ శిక్షణ వ్యాయామం లాంటి యుద్ధ కృషికి సంబంధించిన కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

రాష్ట్ర ప్రభుత్వాలు గూడా వచ్చే సంవత్సరం తమ విద్యా పథకాలలో తగ్గింపులు చేస్తాయి. ప్రాథమిక విద్యగాని లేక సెకండరీ విద్యా సౌకర్యాలుగాని దెబ్బతినకుండా ఉండేలా తమ విద్యా పథకాల సవరించుకోవాలని కేంద్ర విద్యామంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వాల కోరింది.

అధికార వర్గాలను అనుసరించి విద్యా పథకాలలో కోతలు ఈ రంగంలోని కీలక కార్యక్రమాలపై ఎట్టి ప్రభావాన్ని చేయలేవు. విద్యాసంస్థలలో డబుల్ షిఫ్టుల ప్రవేశపెట్టడం వల్ల పెరుగుతున్న విద్యాబోధ భవనాల పూర్తి చేయవచ్చునని తలతడుతున్నది.

ప్రస్తుత ఆర్థిక పరిస్థితివల్ల విద్యారంగంపై గూడా మంచి ప్రభావమే పడింది. వృత్తి మరియు సాంకేతిక విద్యకు సైన్సుకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వబడటంతో పాటు ఎన్.సి.సి. వ్యాయామ విద్య జాతీయ క్రమశిక్షణా పథకాల విస్తృతీకరణ వల్ల యువకులలో క్రమశిక్షణా భావం పెంపొందింపబడగలదు.

Pay little more

అంటవగరాలలో దొరుకు స్థలాలు:

7. క్వాలిటీ ఎక్స్‌ప్రెస్ కేఫ్ అండ్ బార్, అబిడ్ రోడ్ హైద్రాబాద్; 8. నాహాయ్ కేఫ్ అండ్ బార్ గన్ ఫౌండ్రీ, హైద్రాబాద్; 9. మంజా కేఫ్ అండ్ బార్ తిలక్ రోడ్ హైద్రాబాద్; 10. క్వాలిటీ కేఫ్ అండ్ బార్ అబిడ్స్ రోడ్ హైద్రాబాద్; 11. ఆర్. వి. థియేటర్ ప్రామేడ్ త్రూపీ బజార్ హైద్రాబాద్; 13. కిట్టుహోటల్ అండ్ బార్ హిమాయత్ నగర్ హైద్రాబాద్.

సరసమైన భాగ్యల మీద



రాజేంద్ర ప్రసాద్ ఆరోగ్యం

పాట్నా, డిసెం 28

డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఆరోగ్యంలో మరికొద్ది అభివృద్ధి కన్పిస్తున్నది. నేటి ఉదయం వీరి ఉష్ణోగ్రత 99 డిగ్రీలు ఫారన్‌హీట్ ఉన్నది. గడచిన ఆరురోజుల నుండి జ్వరం దగ్గుతో బాధ పడుతున్నారు.

గోవాలో వైద్యుల రిజిస్ట్రేషన్

డా॥ సుశీలానయ్యార్ చే పదిపడకల ఆస్పత్రికి ప్రారంభోత్సవం

పాణి, డిసెం 28

గోవా వైద్య పాఠశాలనుంచి ఉత్తీర్ణులైనవారు వైద్యులుగా రిజిస్టరు చేసుకోవడానికి, గోవా యివ్వరు భారతదేశంలో భాగం కాబట్టి ఎట్టి యిబ్బంది వుండడానికి వీలులేదని కేంద్ర ఆరోగ్యమంత్రి డా॥ సుశీలా నయ్యార్ గోవాకు 35 మైళ్ళదూరములో వది పడకలుగల ఆస్పత్రిని ప్రారంభిస్తూ చెప్పారు.

అంతకుముందు మార్గోవాలో జరిగిన వైశాఖ సాంఘిక పారిశుద్ధ్య వ్యవహారాల గోష్ఠికి ఆమె హాజరైనారు. కూపెంలోని ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీచేశారు. పాణిమ్‌లోని గోవా వైద్య ఆస్పత్రిని, రక్తపు బ్యాంకును చూచారు.

అనుసరణీయం

క్రమశిక్షణ ధైర్య సాహసాలు పట్టుదల భారత జాతిలో పెరగాలని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఉద్బోధ

బార్డోలి, డిసెంబర్ 28

'నేపాలో మనం పొందిన అపజయాలు విచారకరమైనవి అవమానకరమైనవి. మనం ఈ అపజయాలవల్ల కోల్పోయిన ప్రతిష్ఠను తిరిగి సంపాదించుకోవాలి' అని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఇక్కడ ఉద్బోధించారు.

నేడు భారత స్వాతంత్ర్యం భద్రత గౌరవం ప్రమాదంలో పడ్డాయని రాష్ట్రపతి అన్నారు.

భారత ఉపప్రధాని యగు శ్రీ వల్లభభాయి పటేల్ సర్దార్ వల్లభభాయి పటేల్ లోని క్రమశిక్షణ ధైర్య సాహసాలు సంఘటితం చేసే శక్తిలాంటి ఉత్తమ గుణాలను పట్టుదలను మనం అలవరచుకోవాలని ఈనాడు మనకు కల్గిన అవమానాన్ని అధిగమించాలంటే జాతి ముందుకు పోగలుగాలంటే ఈ గుణాలు అవసరమని రాష్ట్రపతి చెప్పారు.

1928 లో ప్రసిద్ధమైన బార్డోలి సత్యాగ్రహాన్ని సర్దార్ పటేల్ ఎత్తుట ప్రారంభించారో అ స్థలంలో జరుపబడిన బహిరంగ సభలో ఆవిర్భవిస్తూ భారతీయులందరిని ఉద్దేశించి సర్దార్ పటేల్ యొక్క గుణగణాలను కీర్తించారు. సర్దార్ పటేల్ దేశంలోని వివిధ వర్గాలు మతాలు కులాలను, ఆనాడు సంఘటితపరచి సత్యాగ్రహాన్ని నడిపారు. నేడు మనం ఇట్టి సంఘటిత భావాన్ని పూర్తి జాతిలో తీసుకొని రావలెను అని కోరారు.

బార్డోలి తాలూకా కేంద్రం 1928 లో ఇచ్చట సత్యాగ్రహాన్ని విజయవంతంగా నిర్వహించి పటేల్ గాంధీజీ నుండి సర్దార్ బిరుదాన్ని పొందారు. డాక్టర్ రాధాకృష్ణన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన స్థలం 1922 లో బార్డోలి రైతులు గాంధీజీ మాటప్రకారం శిక్షాధాన్ని చెల్లించకున్న మామిడిచెట్టుకు కొన్ని గజాల దూరములో ఉన్నది. ఇదేస్థలంలో సర్దార్ పటేల్ ఆరు సంవత్సరాల తర్వాత పన్నుల మాఫీపేత ఉద్యమాన్ని అర్థవైజ్ చేశారు. ఈసత్యాగ్రహం జరిగిన ఒకసంవత్సరానికి లాహోర్ సమావేశములో కాంగ్రెస్ సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని తీర్మానించింది

డాక్టర్ రాధాకృష్ణన్ తమప్రసంగంలో ప్రపంచంలోని వివిధభాగాలలో మన సైన్యం కీర్తి సంపాదించి ప్రథమశ్రేణి సైన్యంగా ప్రసిద్ధిగన్నా నేపాలో మనంగెలవలేకపోయామని సమర్థంగా శత్రువుల ఎదుర్కొనగలుగలేదని చెప్పారు. "మనం మన బలహీనతలు తొలగించుకోవాలి. తిరిగి అట్టిఅవాంఛనీయ పరిస్థితి ఏర్పడనీయరాదు. మనం నేడు పెక్కుఇబ్బందులు ఎదుర్కొంటున్నా మనసైన్యాన్ని పునర్నిర్మించుకొని బలిష్ఠంగా ఆధునికంగా రూపొందించుకొనవలెను" అని తెలిపారు అహింస మనం బలాన్ని ప్రయోగించడానికి అడ్డురాదని వీరన్నారు.

సర్దార్ పటేల్‌కు శ్రద్ధాంజలి సమర్పిస్తూ ఈనిగ్రహం ప్రత్యేకముగా ప్రజల ఉత్తేజితుల చేస్తూండగలదని ఆశించారు.

శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ స్నాతకోత్సవం

తిరుపతి, డిసెం 28

శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ 6 వ వార్షిక స్నాతకోత్సవం వచ్చే ఫిబ్రవరి 6 వ తేదీ జరుగుతుంది. కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి డా॥ కె. ఎల్. శ్రీమాలి స్నాతకోత్సవానికి రాష్ట్రపతి వచ్చి ప్రసంగిస్తారు. స్నాతకోత్సవ సభకు అధ్యక్షత వహిస్తారు.

ప్రధాని నెహ్రూ నాగాగ్రామ్ పయనం

వినోబాజీని దర్శించేందుకు

శాంతినికేతన్, డిసెం 28

ప్రధాని శ్రీ నెహ్రూ శ్రీమతి ఇందిరా గాంధి, ప్రణాళికా సంఘ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణతో కలిసి ఈనెల 26 న మధ్యాహ్నం నాగాబాద్ జిల్లా నాగాగ్రామ్‌కు వెళ్ళి అక్కడ ఆచార్య వినోబా భావేను కలుసుకుంటారు. పశ్చిమ బెంగాల్ గవర్నర్ కుమారి పద్మజా నాయుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బి.సి. సేన్‌లు ప్రధాని పర్యటనలో పాల్గొంటారని తెలుస్తున్నది. ప్రధాని ప్రభృతులు ఆదేరోజు సాయంత్రానికి శాంతినికేతన్‌కు తిరిగి వస్తారు.

పట్టణ మున్సిపాలిటీల ఎన్నికలు

బోథ్ జహీరాబాద్ గద్వాల్ ఖానాపూర్‌ల వివరాలు

హైద్రాబాద్, డిసెం 28

పట్టణ మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికలలో దిగువవారు ఎన్నికైనారు:-

బోథ్:- చరణదాస్, చిన్నమల్లయ్య, అబ్దుల్ జాబిర్, జమీర్ ఖాన్, కె. రాజారెడ్డి, గడ్డంపోచయ్య, బొర్రమల్లయ్య, శంకర్ రావు, గుండిరావు, రాజారెడ్డి, అంజారావు, కుమ్మరివడిపన్న, రామఆశన్న.

జహీరాబాద్:- యాఖూబ్ గోరి, నరసప్ప, రాయ్‌సాల్దీన్, రేవనప్ప, వల్లభదాస్, రామ్‌రెడ్డి, మహాతాబ్ సాహెబ్, శ్రీనివాస్, నరసప్ప, మహమద్ అబ్దుల్ గఫూర్, రాజా కిషన్, టుకియ, విశ్వనాథరావు, ఎం. సాదత్ గోరి, మస్తాన్ సాహెబ్,

గద్వాల్:- మాతం అంజయ్య, రామలయల్లయ్య, లక్ష్మీనారాయణ, రాజయ్య, బొల్లి జాతులబాలయ్య, గొర్రెశీకవులు, యల్లప్ప, వేటల విజయయ్య.

ఖానాపూర్:- గాంధార్ రావు, గండిమల్లనరసింహ, యెరాకరసింహులు, శంకర్ రావు, అబ్దుల్ జబ్బార్ ఖాన్, బాహద్ ఖాన్, అబ్దుల్ రహీం, నరసయ్య, బుచ్చన్న, భీమా, కె. గోపాల్ రావు రామచంద్రారావు, సుజాతాఖాన్.

ఆయుధాలకై
ఆభరణాలు
జాతీయ
రక్షణనిధికి
ఉదారంగా
ఇవ్వండి

సంఘటితభారతావని నిర్మాణమే లక్ష్యం

యువతరం వారి బాధ్యతలపై శ్రీ మురార్జీ ప్రసంగం

బొంబాయి, డిసెం 28

బలీయమైన సంఘటిత భారతావని నిర్మాణానికి యువతరమువారు పడుముకట్టాలని ఇతరదేశాల దృష్టిలో మనకీర్తి ప్రతిష్ఠల ఇనుమడింప చేయాలని కేంద్ర ఆర్థికమంత్రి మురార్జీ దేశాయి నేడు పిలుపునిచ్చారు.

భారతీయ విద్యాభవన్ స్నాతక ప్రసంగాన్ని చేస్తూవీరు భారతదేశంపై చైనా జరిపిన దురాక్రమణను ప్రస్తావించారు. మన ఆత్మగౌరవానికి సంఘటితత్వానికి కలిగిన నష్టాన్ని పూరించుకోవడానికి చైనా బలవంతగా ఆక్రమించుకొని కూర్చున్న భూభాగాలు తిరిగి రాబట్టుకోవాల్సిఉన్నదన్నారు. ఉన్నత విద్యను పూర్తిచేసుకొని ఈ సంస్థనుండి వెళ్ళిపోతున్న విద్యార్థులు మనం కల్పించి సంపాదించుకున్న స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవడములో గురుతరమైన బాధ్యతల నిర్వర్తించాలని, తమ జీవిత పథములో ఎట్టిఇబ్బందులు ఎదుర్కొనవల్సి వచ్చినా అధిగమించి ఈ లక్ష్యాన్ని సాధించాలన్నారు. పూర్వం మనదేశములో చాలా దాడులుజరిగినాయి. మన బలహీనతలు బయటపడినవి. ఆ బలహీనతలన్నింటిని తొలగించుకొని నేడు పురోగమించాలి అని కోరారు శ్రీ దేశాయి.

గాంధీతత్వంపై శ్రీదివాకర్ల ప్రసంగము

వెంకట్రామా రెడ్డి మహిళాకళాశాలపక్షాన

హైద్రాబాదు, డిసెంబర్ 28

రాజాబహదూర్ వెంకట్ రామారెడ్డి మహిళా కళాశాలలో యీ పక్షం రోజులుగా గాంధీ స్టడీ సర్కిల్ యీ శనివారం సాయంత్రం ప్రత్యేక సభకు తీయారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి జి. వి. ఇందిర సభకు అధ్యక్షత వహించారు. గాంధీ స్టడీ సర్కిల్ సంచాలకులు శ్రీమతి కాకర్ కృతజ్ఞతా వందనములర్పించారు.

ఇండియాతో కాన్ఫెడరేషన్

నిరాకరించాల్సినసూచనఅని పాక్ ముస్లింలీగ్ అధ్యక్షుని ప్రకటన

రావల్పిండి, డిసెం 28

ఇండియాతో కాన్ఫెడరేషన్ సూచన పదివచ్చినా పాకిస్థాన్ నిరాకరించవలసిందేనని కాశ్మీర్ సమస్యపై ఒక ప్రకటన చేస్తూ పాకిస్థాన్ ముస్లింలీగుఅధ్యక్షుడు ఖ్వాజా నాజిముద్దీన్ అన్నాడు

ఇండియాతో కాన్ఫెడరేషన్ యేర్పాటువలన పాకిస్థాన్ పార్వభౌమాధికారం నశించగలదని ఆతడు అన్నాడు.

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి యుద్ధమే మార్గమని కూడా నిన్న నాజిముద్దీన్ మరో సమావేశంలో పేర్కొన్నాడు.

18 వ జరిగిన బహిరంగ సభలో గాంధీ స్మారక నిధి అధ్యక్షులు శ్రీ ఆర్. ఆర్. దివాకర్ గాంధీజీ విశిష్టతను వివరించారు. గాంధీజీ సిద్ధాంతాలు విశ్వ శ్రేయస్సునకు సంబంధించినవనియు, సర్వోదయం, సత్యాగ్రహం అహింస, సత్యములే గాంధీతత్వముగ ప్రకటింపబడుచున్నదనియుఆధ్యాత్మిక చింతన, నైతిక బలము దైనందిన జీవితములో అలవరుచుకొని గాంధీజీ మానవాళికి ఆదర్శ పురుషుడయ్యాడని వక్కాణించారు. మహిళా శ్రేయస్సుకై మహాత్ముడు చేసిన కృషిని కూడ శ్రీ దివాకర్ వివరిస్తూ, కళాశాలలోని గాంధీ స్టడీ సర్కిల్ యీ జ్ఞానమువర్ధిల్లుటకు ప్రకటనూ తీయాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి జి. వి. ఇందిర సభకు అధ్యక్షత వహించారు. గాంధీ స్టడీ సర్కిల్ సంచాలకులు శ్రీమతి కాకర్ కృతజ్ఞతా వందనములర్పించారు.

గ్రామపరిశ్రమల అజమాయిషి సమితులకు అప్పగింత

ఖాదీ గ్రామపరిశ్రమల బోర్డుఅధ్యక్షుని వెల్లడి

హైద్రాబాద్, డిసెం 28

ఇప్పుడు బోర్డుక్రిందగల గ్రామపరిశ్రమల ఆయాపంచాయత్ సమితుల పర్యవేక్షణకు మార్చడానికి నిర్ణయంజరిగిందని ఆంధ్రప్రదేశ్ ఖాదీ మరియు గ్రామపరిశ్రమలబోర్డు చైర్‌మెన్ శ్రీ పి.తిమ్మారెడ్డి తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ఈ సందర్భంగా అవసర ఉత్తర్వులు జారీ చేస్తున్నదన్నారు.

పంచాయత్ సమితులు తమ తమ ప్రాంతాలలో ఏయే పరిశ్రమల ఏచోట స్థాపించాలో నిర్ణయిస్తాయి. బోర్డు అందుకుఅవసరమైన గ్రాంటును అప్పులను మంజూరు చేస్తుంది. రాష్ట్ర ఖాదీ గ్రామపరిశ్రమలబోర్డు అలాట్ చేసేడబ్బు సక్రమంగా వినియోగింపజేలా చూచేబాధ్యత పంచాయత్ సమితులది అని శ్రీ తిమ్మారెడ్డి వివరించారు.

బోర్డు ప్రస్తుత వార్షికబడ్జెటు రు. 1.04 కోట్లు, ఇందులో రు. 1.89 లక్షల పిల్లింది ఖర్చులకుగాను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది. మిగతా మొత్తం కేంద్ర ఖాదీ గ్రామపరిశ్రమలబోర్డు గ్రాంట్లు రుణాలద్వారా ఇస్తుంది.

ఇప్పుడు నిర్వహింపబడుతున్న గ్రామపరిశ్రమలలో కొన్ని పాంతీక ఇబ్బందులవల్ల పని మరియు ఆగ్రిపెట్టిన పరిశ్రమలు విజయవంతముగా నడవడం లేదు. ఇప్పుడు ఈ ఇబ్బందుల సవరించడానికి బోర్డు ఉద్యమిస్తున్నది. ఈబోర్డు తేనె పరిశ్రమను గూడా ప్రోత్సహిస్తున్నది. ప్రస్తుతం మనం ఆస్ట్రేలియాముండి తేనెను దిగుమతి చేసుకుంటున్నాం అట్టి అవసరం లేకుండా చేయాలని బోర్డు ప్రయత్నిస్తున్నది.

మన రాష్ట్రంలో కాటిలెల్లం పరిశ్రమ 2210 గ్రామాలు 76 పట్టణాలకు వ్యాప్తమై ఉన్నది. దీనిపై 103164 మంది జీవిస్తున్నారు. మన రాష్ట్రంలో 13 208559 కాటి ఈతచెట్లు ఉన్నాయి. వీటిలో 6495655 మాత్రమే ప్రస్తుతం ఉపయోగంలోకి తేబడినవి.

'ఆధునిక కవుల చరిత్ర' ఆవిష్కరణోత్సవము

గుడివాడ, డిసెం 28

విద్వాన్ శ్రీ తోగంటి దుర్గామల్లి కార్జునరావుగారిచే రచింపబడిన ఆధునిక కవుల చరిత్ర ద్వితీయ భాగమునకు 16 వ తేది సాయంత్రం 5 గంటలకు శ్రీ వెంకటేశ్వర కళా మందిరంలో ఆవిష్కరణోత్సవం జరిగింది. శ్రీ జి. యస్. ఆర్. ఆంజనేయులు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ తుమ్మలపల్లి శివరావు దైవ ప్రార్థన చేశారు. అధ్యక్షులు ఆధునిక కవుల చరిత్రను ఆవిష్కరించి శ్రీ తోగంటి దుర్గామల్లి కార్జునరావు చిరకాలంనుంచి చేయుచున్న కృషిని వివరించారు.

శ్రీ తోగంటి దుర్గామల్లి కార్జునరావు ఆధునిక కవుల చరిత్రను రచించడానికిగల కారణములను వివరించారు.

శ్రీయుతులు చిన్నకోట సూర్యనారాయణ, వి. రామమూర్తి, చిన్నకోట రామచంద్ర శేఖరుడు, మల్లంపల్లి రామమల్లికార్జునుడు, బుర్ర సత్యనారాయణబాబు దుర్గామల్లి కార్జునరావు గారిని కవులు పరిచయము గావించారు. ఈ చరిత్రను శ్రీ కొత్త భావయ్య పౌరాణిక కవితమీయడం సముచితంగా వున్నదన్నారు శ్రీ కొన్నలగడ్డ రామచంద్రరావు వందన సమర్పణ చేశారు.

మలయాలో రైల్వే పనివారి సమ్మె

కౌలాలంపూర్, డిసెం 28

మలయాలోని 14 వేలమంది రైల్వే పనివారు యొక్కవేతనంకొరకు గత అర్ధరాత్రినుంచి సమ్మెచేయ ప్రారంభించారు. మలయా కార్మిక, పోలీసు సర్వీసుల మంత్రి యీ సమ్మెజరగకుండా వుండేందుకు చేసిన తుదిప్రయత్నాలు విఫలమయ్యాయి. రైల్వే పని పనివారలసమ్మె యెప్పటికి ముగుస్తుందనేది యింకా తేలలేదు.

28 న మరో 103 గురు యుద్ధఖైదీల విడుదల

న్యూఢిల్లీ, డిసెం 28

చైనా ఈనెల 28 న 103 గురు భారత యుద్ధఖైదీల బంగ్‌పద్ద విడుదల చేయగలదని నవచైనావార్తాసంస్థ ప్రకటించింది.

రాష్ట్రహిందీ ప్రచార సభ రజతోత్సవాలు వాయిదా

హైద్రాబాదు, డిసెం 28

దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఆంధ్ర రజత జయంతి సమితి కార్యదర్శి శ్రీ ఉన్నవ రాజగోపాల కృష్ణయ్యగారు ఇట్లు తెలియ చేయుచున్నారు:-

దక్షిణ భారత హిందీ ప్రచార సభ- ఆంధ్ర రజత జయంత్యుత్సవములు దేశంలో ఏర్పడిన అశాంతర పరిస్థితుల దృష్ట్యా జనవరి నుండి మే నెలలో జరుపుటకు రజత జయంతి సమితి, ఆంధ్ర సభ కార్యవర్గము వారు నిర్ణయించి యున్నారు. గాన ప్రచారకులు, అభిమానులు ఆదరసహాయ సహకారాలను రజత జయంతి ఉత్సవములు పూర్తి అగువరకు పూర్వము వలెనే అందజేయ ప్రార్థన.

వర్గిమున్సిపల్ యెన్నికల ఫలితాలు

హైద్రాబాదు, డిసెం 28

వర్గిలోని మున్సిపాలిటీకి ఇటీవల జరిగిన యెన్నికలలో యీక్రిందివారు యెన్నికైనట్లు ప్రకటించబడింది:-

శ్రీయుతులు అహ్మద్ షరీఫ్, కె. హెచ్. సుదర్శన్ సి. వెంకటాచారి, వేముల వెంకటయ్య, క్రిష్ణారెడ్డి, మనోహరరెడ్డి, సిద్ధాంతి వెంకటాచారి, బి. గోవిందయ్య, జంగయ్య, యాదవులు మొలగవ్ప.

పాలాడు బౌన్ ముసిపల్ కమిటీకి యీ క్రిందివారు యెన్నికైనారు: శ్రీ యుతులు సిద్ధప్ప, శంకరయ్య, సయ్యద్ జహాంగీర్, సంగప్ప, శ్రీశైలం, చంద్రయ్య, జంగయ్య, సిద్ధప్ప, రామయ్య, కాయన్న.

పాకిస్తాన్‌పై మూడు రాజ్యాల కుట్ర

డాన్ పత్రిక ఆరోపణ

కరాచి, డిసెం 28

ఇండియా పాకిస్తాన్‌లు కాన్ ఫెడరేషన్‌గా ఏర్పడటమే అంతిమధ్యేయమని ప్రధాని నెహ్రూ ప్రకటించాడన్న వార్తపై కరాచి పత్రిక డాన్ వ్యాఖ్యానిస్తూ ఇండియా యునైటెడ్ స్టేట్సు బ్రిటన్‌లు పాకిస్తాన్‌ను అస్థిత్వానికి వ్యతిరేకంగా కుట్ర పన్నుతున్నాయని ఆరోపించింది. పాకిస్తాన్‌లోని మాతృద్రోహులు బుద్ధిహీనులు లంచం తిన్నవారు తప్ప ఎవరూ ఇట్టి కాన్ ఫెడరేషన్‌ను కోరరని ఈ పత్రిక సూచించింది.

చిప్ చాప్‌లోయనుండి చైనా ఉపసంహరణ

హాంగ్ కాంగ్, డిసెం 28

లద్దాక్‌లోని చిప్ చాప్ లోయనుండి చైనా తన సైనికుల ఖాళీచేసిందని పెకింగ్ ప్రభుత్వ ఉపప్రధాని జనరల్ లోతింగ్ తెలిపినట్లుల నవచైనా వార్తా సంస్థ ప్రకటించింది. కాగా కాశ్మీరు ప్రాంతంనుండి గూడా చైనా సైన్యం ఉపసంహరణ [illegible]

యుగోస్లావ్ ఉపాధ్యక్షుడు కార్డెల్జు

బొంబాయి, డిసెం 28

యుగోస్లావియా ఉపాధ్యక్షుడు ఎడ్వర్డ్ కార్డెల్జు ఇక్కడికి అగ్రానుండి ప్రత్యేక విమానంలోవచ్చారు. వీరికి శాంతాక్రూజ్ విమానాశ్రయంలో మహారాష్ట్ర గవర్నర్ విజయలక్ష్మి పండిట్ ముఖ్యమంత్రి కన్నమేవార్ స్వాగతం చెప్పారు.

బ్రిటిష్ ప్రధాని లండన్ రాక

లండన్, డిసెం 28

ప్రెసిడెంట్ కెన్నెడీతో నాసు బాలో శిఖరాగ్ర సంప్రదింపులజరిపి బ్రిటిష్ ప్రధానిమాక్మిలన్ నేడు లండన్ చేరుకున్నారు.

పత్తర్ ఘట్టి ఆర్డ్నాన్స్ ఫ్యాక్టరీ మూసివేత

హైద్రాబాదు, డిసెం 28

పత్తర్ ఘట్టిఆర్డ్నాన్స్ ఫ్యాక్టరీ మూసివేతవల్ల వందలమంది నిరుద్యోగులైనారు.

రక్షణనిధికి విరాళం

వరంగల్, డిసెం 28

గత శుక్రవారం ఏటూరునాగారం గ్రామంలో రెవెన్యూ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి గ్రామప్రజలు రక్షణనిధికై రు. 11 వేల 188 రూపాయల అందజేశారు.

జాతీయ రక్షణ నిధి సహాయార్థం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజారక్షణ కమిటీ

(సాంస్కృతిక కార్యక్రమాలు)

సమర్పించు

మనోరంజకరమైన నృత్యవాద్యకళలు

రుమేరి సిస్టర్స్ & బృందము

(బాంబే)

వారిచే గురువారము (25-12-1962)

నాడు రవీంద్రభారతి హాలులో

సా॥ 6-30 గం. ప్రదర్శించబడును.

టికెట్లు [illegible]

ఆశ్రమహోటల్, [illegible] మరియు హైద్రాబాద్.

మ్యూజిక్ మహల్ హోటల్, [illegible]

బృందావన్ హోటల్ [illegible]

ఆయుధాలకు ఆభరణాలు రక్షణనిధికి విరాళాలు

హైదరాబాద్, డిసెం 23

అనంతపురం జిల్లా కలెక్టరు డిసెంబరు 16 నుంచి 18వ తేదీవరకు అనంతపురం జిల్లాలోని హిందూపూర్, కొడికినపల్లి, పెనుకొండ, మడకశిర, రొళ్ళ జిల్లాలలో పర్యటించినపుడు జాతీయరక్షణ నంధూలు రు. 21,125-68 న.పై.లను, 333.276 గ్రాముల బంగారాన్ని సమర్పించారు. పెనుకొండలో కెయ్యిన్నొక్క రూపాయల వర్సును, 11.88 గ్రాముల బంగారాన్ని ఇచ్చారు. హిందూపురంలో పురపాలక పౌరరక్షణ సమితి జిల్లా కలెక్టరుకు 7,400 రూపాయలను, 198.28 గ్రాముల బంగారాన్ని రక్షణనిధికి విరాళంగా ఇచ్చింది. గోరెంట్ల జిల్లాకు పౌరరక్షణ సమితి తరపున గోరెంట్ల బ్లాక్ డెవలప్ మెంట్ ఆఫీసరు రు. 1,866-44 న.పై.లను సమర్పించారు. కొడికినపల్లి జిల్లాకు డెవలప్ మెంటు ఆఫీసరు జిల్లాకు పౌరరక్షణ సమితి తరపున రు. 2,668-19 న.పై.ల వర్సును, 9 గ్రాముల బంగారాన్ని అందజేశారు. మడకశిర జిల్లాకు పౌరరక్షణ సంఘం నాలుగువేల రూపాయలను, 34.82 గ్రాముల బంగారాన్ని, రొళ్ళజిల్లాకు పౌరరక్షణ సంఘం రు. 4,500 లను, 89 గ్రాముల బంగారాన్ని కలెక్టరుగారు సమర్పించారు.

కొండపల్లి సంచాయతీ సమితిలో డిసెంబరు 16 వ తేదీన జిల్లాకు శంకర్ కార్యాలయంలో జరిగిన జిల్లాస్థాయి పౌరరక్షణ సమితి సమావేశంలో అప్పటికప్పుడే రక్షణనిధికి రు. 2,165 లు వసూలయ్యాయి. ఇద్దరు సభ్యులు రెండు ఉంగరాలను, కుమారి ఎం. సరళత తనదైపోగుల జతను సమర్పించారు, సమితి సభ్యులు తమ స్వియాదాయపు తత్యం ఆరువందల రూపాయలను రక్షణనిధికిచ్చారు.

శ్రీ కాకళంలో డిసెంబరు 10 వ తేదీన రక్షణనిధి సేకరణకు జరిగిన క్రికెటుమ్యాచ్ కి రూ. 48.68 న.పై.లు వసూలయ్యాయి. "విజయానికి ఓటు" అనే నినాదం ప్రకారం పీలువేసిన తక్కువతో శ్రీకాకుళంలో ప్రేక్షకుల వద్దకు వెళ్ళగా యీ మొత్తం వసూలైంది.

నల్లగొండ జిల్లాలో

నల్లగొండ జిల్లా నిరిగొండ గ్రామస్థులు రక్షణనిధికి రూ. 3 వేలు విరాళం [illegible] జిల్లా రెండిన చిలుకూరు తదితర గ్రామస్థులు రూ 748 లు నిధికి జమకట్టారు.

రాష్ట్ర కేంద్ర గ్రంథాలయంలో క్రొత్త తెలుగుపుస్తకాలు

హైదరాబాదు, డిసెం 23

హైదరాబాదులోని రాష్ట్ర కేంద్ర గ్రంథాలయం, బాలవిభాగానికి క్రొత్తగా దిగువతెల్పిన తెలుగుపుస్తకాలు వచ్చాయి.

సుబ్రహ్మణ్యశాస్త్రి, ఎస్-"శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి చిన్నకథలు" కథాగమలు, సుబ్రహ్మణ్యశాస్త్రి, కె-సిందుబాద్ నావికుని కథలు, తాగూర్-కథాగుచ్ఛ, 2, 3, 5 వ భాగములు, తరమరాత్రి వదితీరము, పిన్ని-యితర కథలు, చెకోవ్-కథలు, టాల్ స్టాయ్, తుంటిమార్పు, వీరరాజా. ఎస్-సుబ్బు తెలు, వెంకటరామశాస్త్రి, వి-పంగ్రహకథా సరస్సాగరము, వెంకటరమణయ్య, వి-రెండుకథలు, వీరపాంచాలం, వెంకటశేషకవి, ఎ.శాస్త్రి పంచేశం, వెర్న, కె-భూప్రదక్షిణం విష్ణుశర్మ-విగ్రహి, ప్రేమా, కె-చిలం జీవి యి దిరం, వెంకటరంగయ్య. ఎక్-సమాధానవేదిక.

మెంగనీసు ఖనిజం ఎగుమతి

చవుకరవాణా రేట్లు గడువు పొడుగింపు

న్యూఢిల్లీ. డిసెం 23

వివిధరకాల మెంగనీసు ఖనిజం ఎగుమతికి ప్రస్తుతంగల చవుకరవాణా రేట్లను 1963 డిసెంబరు 31వ తేదివరకూ పొగడించడానికి రైల్వే మంత్రిత్వశాఖ నిర్ణయించినదని, రేట్ల నివేదికలు మొదట్లో 1962 జనవరి 1వ తేదిమంచి 1962 డిసెంబరు 31వరకూ క్రమక్రమంగా 1963 జనవరి 14 వ తేదివరకూ పొడుగించారని రైల్వే మంత్రిత్వ శాఖ ఒక పత్రికా ప్రకటనలో తెలియ చేసింది.

ఆంధ్రప్రదేశ్ యువజన సంఘాలు

సప్త అధ్యర్యాన యీ నెల 27 వ తేది సాయంత్రం 5-30 లకు బాలాయతగూడాలోని వై. యం. సి. ఏ. హాలులో యువజన నాయకుల సమావేశ జరుగుతుంది. కేంద్ర మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ సభలో ప్రసంగిస్తారు. రాష్ట్ర సమాచార శాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సభకు అధ్యక్షత వహిస్తారు.

నగర కార్పొరేషన్ ఆధ్వర్యాన రక్షణకమిటీ

31 మంది సభ్యులతో యేర్పాటు

హైదరాబాదు డిసెం 23

మొన్నజరిగిన హైదరాబాదుమున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో 31 మంది సభ్యులగల మున్సిపల్ కార్పొరేషన్ రక్షణకమిటి ఏర్పాటు చేయబడినది. ఈ కమిటీలో నగర మేయర్ రాణి కుముదినీదేవి, డిప్యూటి మేయర్ శ్రీ జయారావు, స్థాయీ సంఘ అధ్యక్షులు శ్రీ బన్సీలాల్ గుప్త, శ్రీ సుల్తాన్, పఠాన్ సుర్దీన్ అవాసీ, శ్రీ దేవేంద్రపూరి గోస్వామి మొదలైనవారు సభ్యులుగావున్నారు.

నిన్నటి సమావేశానికి మేయర్ రాణి కుముదినీదేవి అధ్యక్షత వహించారు. సమావేశంలో రక్షణ కమిటి యేర్పాటు చేయాలన్న తీర్మానాన్ని శ్రీ జాబూరావు ప్రతిపాదించగా శ్రీ అవాసీ బలపర్చారు. తీర్మానము యేకగ్రీవంగా ఆమోదించబడినది.

రాష్ట్రప్రభుత్వం లోగడ జంటనగరాల కొరకు నగరమేయర్ అధ్యక్షతన యేర్పాటుచేసిన పౌరరక్షణ సంఘం రు. 4,500 లను, 89 గ్రాముల బంగారాన్ని కలెక్టరుగారు సమర్పించారు.

కొండపల్లి సంచాయతీ సమితిలో డిసెంబరు 16 వ తేదీన జిల్లాకు శంకర్ కార్యాలయంలో జరిగిన జిల్లాస్థాయి పౌరరక్షణ సమితి సమావేశంలో అప్పటికప్పుడే రక్షణనిధికి రు. 2,165 లు వసూలయ్యాయి. ఇద్దరు సభ్యులు రెండు ఉంగరాలను, కుమారి ఎం. సరళత తనదైపోగుల జతను సమర్పించారు, సమితి సభ్యులు తమ స్వియాదాయపు తత్యం ఆరువందల రూపాయలను రక్షణనిధికిచ్చారు.

గిజెంగా విడుదల కోరుతూ తీర్మానం

లిమొపాల్డ్విల్, డిసెం 23

గత జనవరిలో అరెస్టు చేయబడిన కాంగో మాజీ ఉపప్రధాని అంటోనీ గిజెంగాను 48 గంటలలోగా విడుదల చేయాలనికోరుతూ కాంగో ప్రతినిధుల సభ మొన్న తీర్మానించింది.

చేనేత సహకార సంఘ భవన ప్రారంభోత్సవం

దుబ్బాకలో శ్రీ గుంటక నరసయ్య పంతులుచే

దుబ్బాక, డిసెం 23

దుబ్బాక చేనేత సహకార సంఘ భవనాన్ని శ్రీ గుంటక నరసయ్య పంతులు ఈనెల 14 వ ప్రారంభిస్తూ సహకారసంఘాలు పారిశ్రామికులకు ఉత్పత్తిని అధికంచేసేశక్తిని కల్పిస్తాయన్నారు. గాంధీజీ ఆశించిన ఏమార్థ్యము సహకార సంఘాలవలన పొందవచ్చునని ఆయన అన్నారు. సభా ప్రారంభంలో శ్రీ టి. కాంతారావు సంఘ కార్యకలాపాలను, భవననిర్మాణ కార్యక్రమాన్ని వివరించారు. తరువాత బి.డి.ఓ. శ్రీ భానుమన్, సహకార విస్తరణాధికారి శ్రీ వెంకటనుల్యయ, శ్రీ కె. రామయ్య ప్రసంగించారు. శ్రీ బి. కాలకృష్ణ వందన సమర్పణతో సభ ముగిసింది.

చెల్లిన నామినేషన్ల తుది జాబితా

హైదరాబాద్, డిసెం 23

ఉస్మానియా విశ్వవిద్యాలయము సెనేట్ లో ఏర్పడిన రెండు ఖాళీలకు ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులను ఎన్నికకు నామినేషన్లు ఉపసంహరించుకోవలసిన ఆఖరు తేదిని యీ నెల 17 వ తేదీ సా. 5 గంటలని నిర్ణయించారు. ఈ నిర్ణీతకాలములో నలుగురు అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరణ పోటీనుండి అభ్యర్థులుమంచి రాలేదు. అందువల్ల చెల్లిన నామినేషన్ల తుది జాబితా ఈ క్రింద ఇవ్వబడింది:-

శ్రీమతి వైజయన్తీపాలేగం, శ్రీ వి. వి. రాఘవాచారి, శ్రీ కె. ఎం. సిద్దారెడ్డి.

మేఘాలపైన నౌకా నిర్మాణ కేంద్రం

మాస్కో, డిసెం 23

అల్బియిన్ పర్వతాలలోగల ఇనిక్ కుల్ సరస్సువద్ద రెండున్నర సంవత్సరాలయి ఒక నౌకా నిర్మాణ కేంద్రం ఉంది. ఇక్కడ ఇప్పటికి రెండు మోటారు నౌకలు, ఆరు పెద్ద పడవలు నిర్మించబడినాయి. ఇప్పుడీ కేంద్రం కజక్ స్తాన్ కోసం నౌకలను నిర్మిస్తూ ఉంది.

కిర్గిజియాలో కూడా ఎత్తుగ కొండలలో తన్న ఈ నౌకా నిర్మాణకేంద్రం ఒక పెద్దనౌకను నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నది. దీనిపొడవు 64 మీటర్లు, వెడల్పు 10 మీటర్లు ఉంటుంది. ఇది 600 టన్నులకు పైగా డిస్ప్లేస్ మెంటు కలిగి ఉంటుంది.

కొత్త రసాయనిక వస్తువులు

సోవియట్ శాస్త్రవేత్తలు కొత్త రసాయనిక వస్తువులను రూపొందిస్తున్నారు. అవి సోవియట్ పరిశ్రమలలో ఉపయోగించబడతాయి.

భారత దేశంలో గ్రామాభివృద్ధి

ప్రోత్సాహకరంగా వున్నదని యుగోస్లావియా ఉపాధ్యక్షుని ప్రశంస

న్యూఢిల్లీ, డిసెం 23

నిన్న ఉదయం మెహరౌలీ పూర్ గ్రామంలో మెహరౌలీ సమాజాభివృద్ధి క్లాకు పంచాయతీలు, పంచాయతి సమితి సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ, యుగోస్లావియా ఉపాధ్యక్షులు శ్రీ ఎడ్వర్డు కార్డెల్, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి పరచడములో భారత దేశం చేసిన కృషి ప్రపంచ మంతకూ ప్రోత్సాహకంగా వుందని ప్రశంసించారు.

కార్డెల్ దంపతులు మెహరౌలీ పూర్ వచ్చినప్పుడు వారికి ఘన స్వాగతము యివ్వబడింది. వారి పెంట కేంద్ర ప్రభుత్వ సమాజ శాస్త్ర, పంచాయతీరాజ్య, సహకార శాఖ ఉపమంత్రి శ్రీ పి. ఎన్. మూర్తి వచ్చారు.

గ్రామీణులు నిర్వహిస్తున్న వివిధ అభివృద్ధి పథకాలలోనూ శ్రీ గార్డెల్ గాఢమైన ఆసక్తి కనబరచారు అయన స్థానిక వ్యవసాయోత్పత్తుల సమూహాలనూ, మేలురకం వ్యవసాయ పరికరాలను, కుటీర పరిశ్రమలో తయారయిన వస్తువులనూ, సహకార సంఘాన్ని, శ్రీ వృత్తి శేంద్రాన్ని, వక్షుచికిత్సాలయమూ చూశారు.

బాలికల సీనియర్ బేసిక్ పాఠశాల వద్ద ఆయన గౌరవార్థం వందన విద్యార్థులు జరిగింది. విద్యార్థులు వ్యాయామ ప్రదర్శన కూడా చేశారు.

దరిమిలాను ఉపాధ్యక్షుడు జిల్లాలోని పంచాయతీ, పంచాయతీ సమితి సభ్యులను కలుసుకొన్నారు. సమాజ వికాస కార్యక్రమం ప్రారంభమైన దగ్గరనుంచీ, జిల్లాలో జరిగిన అభివృద్ధిని, మదంగీర్ గ్రామ పంచాయతి సర్పంచ్, శ్రీమతి కౌసల్యాదేవి ఉపాధ్యక్షునికి వివరించారు. స్త్రీల విద్య, శిశువుల సంక్షేమం విషయంలో శ్రద్ధ చూపబడుతోందని, మొదటి సారిగా వ్యవసాయంలో ట్రాక్టర్లు ఉపయోగించబడుతున్నాయి సీ స్త్రీలందర్నీ త్వరలో విద్యావంతుల్ని చేయాలని తాము కృతనిశ్చయంతో ఉన్నామని ఆమె చెప్పారు.

శ్రీ కార్డెల్ తమకు ఇచ్చిన సహకారానికి గ్రామీణులకు కృతజ్ఞతలు తెలుపుతూ జిల్లాలో జరుగుతున్న కృషికి తాము ముగ్ధులైనామనీ, వారు సాధించిన విజయాలను గ్రామ సీమలలో నెలకొన్న సహకారవల్లనే సాధ్యమయిందనీ అన్నారు. యుగోస్లావియాలోకూడా ప్రజలు ఇదే పద్ధతిలో పురోగమిస్తున్నారనీ, ఉభయ దేశాలమధ్య ఏర్పడిన సఖ్యం శాశ్వతమైనదనీ, తాము ఒకరినుంచి ఒకరు నేర్చుకోవలసింది ఎంతో ఉన్నదనీ చెప్పారు

శ్రీ పి. ఎన్. మూర్తి ప్రసంగిస్తూ అగ్రామంలో శ్రీ కార్డెల్ కు యిచ్చిన మన స్వాగతం చూస్తే యుగోస్లావియా ప్రజలన్నా, ఆదేశం అధ్యక్షులు మార్షల్ టిటో అన్నా భారత ప్రజలకి ఎంత అనురాగంవున్నదో బోధపడుతుందనీ ఈ వాడు దేశములో మాటికి రెండైనా గ్రామాలలో మహిళలు పంచాయితీ కృషిలోనూ, అభివృద్ధి కార్యకలాపాలలోనూ పాల్గొంటున్నారనీ అన్నారు.

శ్రీమతి కార్డెల్ మాట్లాడుతూ భారతదేశం గ్రామసీమలలో మహిళలు అద్భుతమైన ప్రగతిని సాధించారనీ వారి కృషివల్ల సమాజ జీవితం మారిపోతోందనీ పేర్కొన్నారు. భారతదేశంలో మహిళలు అత్యంత సమర్థతతో తమ కార్యకలాపాలను చూసుకుంటున్నారన్న డానికి మేహరౌలీ పూరులో తాము ఈ ఉదయము చూసిన విషయాలే సాక్ష్యమనికూడా ఆమె అన్నారు.

హిందీకవి రచనలపై పరిశీలన

సోవియటు పండితునిచే

లెనిన్ గ్రాడ్, డిసెం 23

హిందీ విద్యార్థి తాగూర్ కావ్యాలలోని వాయకుంగూర్చి సోవియట్ ప్రాచ్య విద్యాధ్యయనవేత్త విక్టర్ కాలిన్ మొట్ట మొదటిసారిగా ఒక వ్యాసం వ్రాశారు.

ఈ కవి రచనలలో "మానవత, విశ్వస్వామి కాదర్శాలను ప్రచారము చేశారు"ని విక్టర్ కాలిన్ వ్రాశారు. లెనిన్ గ్రాడ్ విశ్వ విద్యాలయము ప్రాచ్యవిద్యల గూర్చి ప్రచురించిన శాస్త్రీయ రచనా సంకలనంలో యీ వ్యాసం వెలువడింది.

రవీంద్రనాథ్ టాగూర్ రచించిన "బలిదానం", "శరత్కాలోత్సవం", "సవాతన దుర్గం" అనే మూడు నాటకాలను సరిపోల్చి ఎరివా బ్రోసాలిబా వ్రాసిన పరిశీలన కూడా ఈ గ్రంథంలో ఉంది.

భారతీయ విద్యాధ్యయన వేత్త ఫెలిక్స్ లోగ్దనోవ్, ఆధునిక ప్రఖ్యాత హిందీరచయిత యస్ పాల్ కవితలు గూర్చి ఒక వ్యాసం వ్రాశారు.

నిర్బంధ ప్రాథమిక విద్య-జాతీయ ప్రణాళిక

శ్రీ వి. పి. రాఘవాచార్యులు

భారతరాజ్యాంగ చట్టములోని 45వ నిబంధన (నిర్దేశక సూత్రాల) ప్రకారం, రాజ్యాంగం అమలులోనికి వచ్చిన నాటినుండి 10 సంవత్సరాల లోగా అనగా జనవరి 1960 నాటికి, దేశంలోని 14 ఏళ్ల వయస్సుగల బాల బాలికలందరికీ నిర్బంధ ఉచిత ప్రాథమిక విద్యాసౌకర్యాలు కల్పించవలసి ఉన్నది. ఆగడువు ఇప్పటికేదాటిపోయినది. మొదటి రెండు పంచవర్ష ప్రణాళికలలో నిర్బంధ ఉచిత ప్రాథమిక విద్యావధకం అమలు జరుపుకోలేక పోయినాము.

రెండవ ప్రణాళిక ముగిసేసరికి 1-5 తరగతులలో చేర్చుకోబడిన 6-11 సంవత్సరాలమధ్య వయస్సుగల బాల బాలికల సంఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో 29-75 లక్షలు. అవయస్సుగల బాలబాలిక మొత్తము సంఖ్యలో ఇది 63.6 శాతం మాత్రమే. బాలురు 78.7, బాలికలు 48. శాతం. భారత దేశంలోని ఇతర రాష్ట్రాలలో పోల్చి చూచినప్పుడు ఈవిషయంలో ఆంధ్రప్రదేశ్ కు 7 వ స్థానం లభిస్తున్నది. కేరళ, మద్రాసు, మైసూరు, గుజరాత్, మహారాష్ట్ర పశ్చిమబెంగాలు రాష్ట్రాలు 6-11 సంవత్సరాలమధ్య వయస్సుగల బాలబాలికలను పాఠశాలలో చేర్చే కృషిలో మనరాష్ట్రాని కన్న ముందున్నవి. ఇక 11-14 సంవత్సరాల మధ్యవయస్సు గలవారికి విద్యాసౌకర్యాలు కల్పించడములో మన రాష్ట్రం మరీ వెనుకబడి ఉన్నది. ఇతర రాష్ట్రాలలోపోల్చిచూచినప్పుడు 12 వ స్థానం పొంది ఉన్నది. యీ ఈవయస్సుగల బాలబాలికల మొత్తం సంఖ్యలో 17.9 శాతం(బాలురు 27.8, బాలికలు 8.0 శాతం) మాత్రమే అంటే 4.08 లక్షలు, రెండవ ప్రణాళికాంతానికి 6-8 తరగతులలో ఉన్నారు.

మూడవ ప్రణాళికారంభంనుండి 6-11 సంవత్సరాల మధ్యవయస్సుగల బాలబాలికలకు మట్టుకే నిర్బంధ ఉచిత విద్యావధకం విస్తరింపజేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిశ్చయించాయి. అంటే రాజ్యాంగచట్టములో నిర్దేశింపబడినట్లు 6-14 సంవత్సరాల వయోవర్గానికి ఈపథకం విస్తరింపజేయక 6-11 సంవత్సరాలవయోవర్గానికే పరిమితం చేయబడినది. అదీ, ఆ వయోవర్గంలోని మొత్తం బాలబాలికలకు వర్తింప జేయబడలేదు. మూడవ ప్రణాళికాంతానికి మన రాష్ట్రంలో ఈ వయోవర్గంలో 52.9 లక్షల బాలబాలికలుంటారని అంచనావేసి, వారిలో 4.42 లక్షల పిల్లలకు మాత్రమే విద్యాసౌకర్యాలు కల్పించబడుటవల్లు రాష్ట్రప్రభుత్వం నిర్ణయించినది. అంటే ఈ వయోవర్గానికి చెందిన బాలబాలికలలో 84.5 శాతం మాత్రమే మూడవ ప్రణాళికాంతానికి పాఠశాలల్లో ఉంటారన్న మాట. మిగిలిన 15.5 శాతం పిల్లలు అలాగే ఉండిపోతారు. వాల్గవ ప్రణాళికాంతంవరకు 6-11 సంవత్సరాల వయోవర్గానికికంటా నిర్బంధ ఉచిత ప్రాథమిక విద్యావధకం వర్తింపజేయగలదని ప్రభుత్వంవారి ఆలోచన.

ఇక 11-14 సంవత్సరాలు వయోవర్గానికిచట్టి సౌకర్యం వర్తింపజేయడానికి 6వ ప్రణాళికాంతంనాక అంటే 1980వ సంవత్సరం ప్రాంతందాకా, పట్టవచ్చు. అమలుకున్న ప్రణాళిక అనుసరించి ప్రకారం అమలు జరిగితే రాజ్యాంగ చట్టంలో నిర్దేశింపబడినట్లు బాలురికి మరో 2 దశాబ్దాల తర్వాతగాని 14 సంవత్సరాల వయస్సుగల బాలబాలికలందరూ విద్యాభ్యాసంచేసే సౌకర్యం పొందజాలరు.

కాని "అడుగులోనే హంసపాదు" అన్నట్లు 6-11 సంవత్సరాల వయోవర్గానికి మాత్రమే పరిమితం చేయబడిన నిర్బంధ ఉచిత విద్యావధకం ప్రారంభించిన రెండవ సంవత్సరములోనే ప్రభుత్వం దానికంతరాయం కల్పించ తలపెట్టినది. గత సంవత్సరం అనగా 1961-62 విద్యాసంవత్సరంలో 6-7 సంవత్సరాల మధ్య వయస్సుగల బాలబాలికలకు నిర్బంధ విద్యా పథకం వర్తింపజేయబడినది. ఈ వయోవర్గంలో తెలంగాణాలో 75 వేలు, ఆంధ్రప్రాంతంలో 45 వేలు బాలబాలికలుంటారని అంచనా వేయబడినది. వీరిలో ఎంతమంది పాఠశాలల్లో చేరారో సరియైన లెక్కలు ఇంకా ప్రభుత్వం ప్రకటించకపోయినా ఒక లక్షపైచిల్లర చేర్చుకోబడినట్లు తెలియవచ్చినది 8,300 ఉపాధ్యాయులు నియమింపబడినారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన నిర్బంధ విద్యా విషయిక చట్టంలోని కొన్ని సవరణలు ప్రయోగింపబడకుండానే ఉపాధ్యాయుల కృషివల్లను, ప్రజాసంస్థలైన పంచాయతి సమితులు, జిల్లాపరిషత్తుల ప్రయత్నాలవల్లను మధ్యాహ్న భోజనం, పుస్తకాలు, పలకలు ఉచితంగా పంచిపెట్టే ఆకర్షణవల్లను, స్థానికసంస్థల ప్రతినిధులను గ్రామాల్లో ఇంటింటికివెళ్ళి తల్లిదండ్రులను నచ్చజెప్పి పిల్లలను బళ్ళల్లో చేర్పించవలసిందిగా ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. విజ్ఞప్తులుచేసింది. "అవిద్యపై యుద్ధం" అనే పేరుతో రాష్ట్రప్రభుత్వ సమాచారశాఖ ప్రచురించిన కరపత్రంలో ఇలాఉంది.

దేశ సౌభాగ్యంకోసం ఈ వాడు వివిధ రంగాల్లో వివిధమైన ప్లానులు ఎన్నో ఉన్నాయి. అవన్నీ జయప్రదంగా కొనసాగాలంటే ప్రజలలో ఉత్సాహంగలిగిన నాయకులు బయలు దేరడం అవసరం. బ్రహ్మాండమైన ప్లానులను అమలుజరుపడానికి గ్రామ, పట్టణ ప్రాంతస్థాయి లన్నిటిలోనూ నాయకులు ఎంతో అవసరం. అట్టి నాయకులకు శిక్షణఇచ్చేసంస్థలే విద్యాలయాలు.

"అందుచేత ప్రతి పౌరుడూ విద్యనేర్చుకోవడమన్నది తన ప్రధాన కర్తవ్యంగాంచుకోవాలి, తమ బిడ్డలను చదివించాలి. బ్రతుకుబాటపై వయనింపజేసి జీవితానికి నిండుతనం చేకూర్చే నిజమైన సాధనమే విద్య. వ్యక్తిగతస్వభావాలను తీర్చిదిద్ది, నడవడికను అమర్చి, ధైర్యాన్ని, ఉత్సాహాన్ని పూరించి, ఆత్మస్థైర్యాన్ని కలగజేయడమే విద్యయొక్క పరమావధి."

పై "ప్రవచనాల" లోని లక్ష్యాలు సాధింపబడాలంటే తక్షణ ప్రయోజనానికి సాంఘికవిద్య, భావిప్రయోజనానికి, నిర్బంధ ప్రాథమికవిద్య ఉపకరణాలు, సాంఘిక (వయోజన) విద్య విషయంలో నైతే ప్రభుత్వం పూర్తిగా ఉపేక్షాభావం వహించినది. విద్యాశాఖ డైరెక్టరు కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పడిఉన్న "సాంఘిక విద్యాశాఖ" రద్దు చేయబడినది. జిల్లా సాంఘిక విద్యాధికారులను నియమిస్తామని కొందరికి ప్రత్యేక శిక్షణఇచ్చి, శిక్షణ పొందినచ్చిన తరువాత ఆ అధికారుల సేవనికి నియోగించలేదు. ప్రతి పంచాయతిసమితిలో ఒక సాంఘిక విద్యాధికారి ఉన్నాడు. అతనికి సరియైన మార్గదర్శనంలేక ఏమిచేయాలో తెలియక చేతులు ముడుచుకొని కూర్చున్నాడు. సాంఘిక విద్యాధికార్లకు పనిలేదనే వెపంమీద ఇప్పుడు ఆవదవులను కూడా రద్దు చేయాలని సంకల్పిస్తున్నట్లు వినికిడి.

ఇక నిర్బంధ ప్రాథమిక విద్యా పథకాన్ని సమర్థనీయం ఖండింపబడుతున్నారు. దేశంలో ఏర్పడ్డ ఆత్యవసర పరిస్థితులదృష్ట్యా ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించి, వీలైనంత పొదుపు చేయాలనే విషయంలో ఎవ్వరికీ అభిప్రాయభేదం ఉండదు. కాని నిర్బంధ ప్రాథమిక విద్యా పథకాని కంతరాయం కల్పించి పొదుపుచేయాలనడంవంటిదే కాగలదు. ఈవత్సరంనియమించిన ఉపాధ్యాయులలో సగం మందిని, సమారు 1600 మందిని తొలగించి పాఠశాలలు నిర్వహించడం సాధ్యమైన కార్యంకాదు. అవసరమైనచోట "షిఫ్టు" పద్ధతి అమలు పరచమని ప్రభుత్వం వారంటున్నారు. పాఠశాల భవనాలు లేకపోతే స్థలంలాంటి "షిఫ్టు" పద్ధతిని నడపవచ్చును. కాని ఉపాధ్యాయులే లేకపోతే "షిఫ్టు" పద్ధతి ఏలానడపడం. "షిఫ్టు" పద్ధతి అంటే కొన్ని తరగతులు ఉదయం 4 గంటలు, మరికొన్ని తరగతులు సాయంత్రం 4 గంటలు అదే భవనములో నడిపడమన్నమాట. ఉపాధ్యాయులులేని "షిఫ్టు" పద్ధతిలో ఈ 8 గంటలు అదే ఉపాధ్యాయుడు పనిచేయవలసిఉంటుంది, అతడే మరోధిస్తాడు? కాలురేమి నేర్చుకుంటారు? 8 గంటలపని ఒత్తిడి ఎక్కువవుతుందని బడివేళలు తగ్గిస్తే ఏదో లాంఛనానికే బడి నడిపినట్లవుతుంది గాని పిల్లలు బడి వాతావరణంలో, తోటి బాలుర సహవాసంలో, ఉపాధ్యాయుని పర్యవేక్షణలో ఉండవలసినంతకాలంఉండి. ఆ విధంగా వారికి అలవడే లక్షణాలు అలవడవు. వారి అభిరుచులు, వారి కౌతూహలము, వారి అవసరాలు పోషింపబడజాలవు ఆలాంటి పాఠశాల విద్య నిరుపయోగమవుతుంది.

ఇదివరకే 69, 70, 80 మంది పిల్లలు ఒక్కొక్క తరగతిలో ఉండగా, వారితో ప్రాథమికోపాధ్యాయులు సతమత మవుతుంటే, నియమింపబడిన ఉపాధ్యాయులలో సగం తగ్గించినచో, పాఠశాలలు చాలా ప్రదేశాలలో మూసివేయబడవలసివచ్చును. అధికారుల ధోరణానికి తెలిపిపెట్టినా, అక్కడ చదువుసంధ్యలు సాగవు. గొర్రెల మందలను తోలినట్లు ఆ పిల్లల గుంపులను అల్లరిని వర్ధటముతోటే ఉపాధ్యాయునికి సరిపోతుంది. కనుక సవిధంగా చూచినా ఉపాధ్యాయులను తొలగించాలనే ప్రభుత్వ నిర్ణయము సత్ప్రయోజన బుద్ధితోగాని, దూరాలోచనతోగాని కూడుకొన్నదికాదు;

విద్యారంగంలో పొదుపుచేసే సంకల్పమే హర్షనీయంకాదు. పొదుపు చేయవలసేవస్తే మూడవతరగతినుండి ఇంగ్లీషు ప్రవేశపెట్టి దానికై 15 వేల మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలనే పథకం, ప్రతి జిల్లాలో ఒక అనుకున్న అంచనాలకంటే ఎక్కువ సంఖ్యలో పాఠశాలల్లో పిల్లలుచేరారు. విద్యాశాఖవారు కేటాయించిన ఉపాధ్యాయులసంఖ్య చాలదనీ, భవనాలు, పరికరాలు ఇంకా కావాలని విద్యాశాఖాధికారులు, స్థానిక సంస్థల యజమానులు, ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు.

ఈ పథకాన్ని ఈ యేడు అనగా 1962-63 విద్యా సంవత్సరంలో 7-8 సంవత్సరాల వయోవర్గానికి విస్తరింపచేశారు. ఈ సంవత్సరం మరో 8,200 మంది ఉపాధ్యాయులను క్రొత్తగా నియమించునట్లు పోస్టులు మంజూరు చేశారు. 1960-61 సంవత్సరంలోనే ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చే కార్యక్రమం పెద్దయెత్తున ప్రభుత్వం ప్రారంభించింది. ఎన్నో హైయర్ గ్రేడు, మరియు సెకండరీ గ్రేడు ట్రేనింగు పాఠశాలలు నెలకొల్పబడినవి, ఆంధ్రప్రాంతంలో చాలామట్టుకు శిక్షణపొందిన ఉపాధ్యాయులే ఉన్నారు, తెలంగాణాలోమాత్రం శిక్షణపొందిన ఉపాధ్యాయులు 33 శాతం మాత్రమే. ద్వితీయ ప్రణాళికాంతంలోనే ప్రారంభింపబడిన శిక్షణాలయాల్లో ఏటా సుమారు 2500 ఉపాధ్యాయులకు (పర్షీయమున్న వారికి, క్రొత్తవారికి కలిపి) శిక్షణసౌకర్యాలు ఏర్పాటుచేయబడినవి. ఇదివరకే ఉద్యోగంలో ఉన్నవారికి ఒక సంవత్సరం శిక్షణ, ఇవ్వబడుతున్నది. క్రొత్తవారికి నెలకు 30,35 రూపాయలు స్టైపెండు ఇచ్చి రెండేండ్ల శిక్షణ ఇవ్వబడుతున్నది. శిక్షణాలయాల్లో చేరేటప్పుడు వీరియొద్ద కనీసం 5 సంవత్సరాలైనా ఉపాధ్యాయ వృత్తిలో ఉండేటట్లు బాండు వ్రాయించుకుంటారు, రెండేళ్ళకాలం వ్యయంచేయడమేగాక శిక్షణ పొందినవారు మరే వృత్తిలోను ప్రవేశం అంతమలభంగా పొందజాలరు.

ఇంత చురుకైన విద్యా విస్తరణ కార్యక్రమం ప్రారంభించి, ఆకస్మాత్తుగా ప్రభుత్వం నిర్బంధ ప్రాథమిక విద్యా పథకానికి విఘాతం కల్పించడానికి ఎంతమాత్రమూ సముచితమైన చర్యగాని, సమర్థనీయమైన పద్ధతిగాని కాజాలదు. వీరా దురాక్రమణవల్ల దేశానికి కల్గిన విపత్తును ఎదుర్కొనగా గాని, పొదుపు పేరుతో, ధుర్వ్యయాన్ని తగ్గించే పేరుతో ఈ నడు నిర్బంధ విద్యా పథకం క్రింద మంజూరు చేయబడిన 8200 ఉపాధ్యాయుల పోస్టులలో సగం తగించివేస్తున్నట్లు విద్యాశాఖ డైరెక్టరు నవంబరు మాసాంతంలో, విద్యా సంవత్సరం మధ్యలో, ఉత్తర్వుదేశారు. తత్ఫలితంగా ఈ వరకే నియమింపబడిన ఉపాధ్యాయులలో సగానికి సగంమంది తొలగించడం జరుగుతున్నది. తొలగించబడిన వారిలో ప్రభుత్వ వ్యయంతో శిక్షణపొందిన వారు కూడా ఉండటం గమనార్హం.

1961 సంవత్సరపు జనాభా లెక్కల ననుసరించి ఆంధ్రప్రదేశ్ లో మాటికి 21.2 మంది మాత్రమే అక్షరాస్యులు. భారతదేశంలోని ఇతర రాష్ట్రాలతోను కేంద్రపాలిత ప్రాంతాలతోను పోల్చి చూచినప్పుడు మన రాష్ట్రానికి అక్షరాస్యత విషయంలో 15వ స్థానం వస్తుంది. పొరుగు రాష్ట్రాలైన మద్రాసు (31-4 శాతం) మహారాష్ట్ర (29.8శాతం) మైసూరు (25.4 శాతం) కేరళ (46.8 శాతం) కడకు చిన్న రాష్ట్రమైన ఒరిస్సా (21.7 శాతం) కూడా మన రాష్ట్రానికంటే ముందున్నవి. తెలంగాణా జిల్లాలలో, ఒక హైద్రాబాద్ జిల్లా తప్ప అక్షరాస్యులసంఖ్య మరీ తక్కువగా ఉంది. అంటే 11 మందిలోని 20 శాతం మధ్యఉన్నది. ఆదిలాబాద్ జిల్లాలో అక్షరాస్యత 11.5 శాతం మాత్రమే. తెలంగాణాలో 6 జిల్లాలలో స్త్రీల అక్షరాస్యత 6 శాతం కంటే తక్కువ, (ఆదిలాబాద్ 4.4 శాతం, కరీంనగరం 4.4 శాతం, మెదక్ 4

రాకపోకలు

ఆర్థిక, వాణిజ్య శాఖలమంత్రి శ్రీ కామర్తి వెంకటరెడ్డి నిన్న గుడివాడనుంచి బందరుకు కైలుదేరి వెళ్ళారు. మచిలీపట్నం, మంగళగిరి, గుంటూరు, పత్తిపల్లి, తెనాలి, పొన్నూరు, చీరాల, ఒంగోలు మీదగా కనిగిరి, కావ్యాకుమారిలో కూడా పర్యటించి 19వ తారీఖు 23వ తేదీన హైదరాబాదుకు తిరిగి వస్తారు.

భువనవాణి, కమ్యూనిటీ సర్వీస్ శాఖల మంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ ఈనెల 28వ తేదీన హైదరాబాదునుంచి మద్రాసుకు విమానంలో కైలుదేరి వెళతారు. కావ్యాకుమారిలో జరిగే దక్షిణ మండల సమావేశానికి హాజరై డిసెంబరు 31వ తేదీ సాయంత్రము 5-40 గంటలకు హైదరాబాదుకు తిరిగి వస్తారు.



ఆకాశవాణి

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసైకిళ్లు)

డిసెంబర్ 25 మంగళవారం

ఉ: 6-30 సుప్రభాత్, 6-35 కార్యక్రమ వివరణ, 6-45 భక్తి రంజని, 7-00 తెలుగు వార్తలు, 7-15 వేణు విశేష సం, 7-30 సంగీత కచేరి: 7-50 శ్యామలాదేవి: ఖయాల్, 7-45 భక్తి సంగీత్, 8-00 ఆంధ్ర వార్తలు, 8-15 హిందీ వార్తలు, 8-30 విజయవాడ వరలు, 9-00 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము, కులపతి విద్యాపీఠ వి. రామమూర్తి "రేణు", వి తలు-విశేషాలు, సినీగీత, 1-00 సుగమ సంగీత: సరళా వర్మ, 1-15 శ్యామలాదేవి: ఖయాల్, 1-30 వాద్యగోష్ఠి; నిలయ విద్వాంసులు, 1-50 తెలుగు వార్తలు, 2-00 హైదరాబాద్ వి వరలు, 2-10 ఉర్దూ వార్తలు, 2-20 హైదరాబాద్ వి వరలు, 2.30 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సుగమ సంగీత, 6-30 నగర వాణి కార్యక్రమము, డాక్యుమెంటరీ చిత్ర సమీక్ష- యస్. ఎల్. నరసింహారావు, ప్రవాసి స్కెచ్ రచన: వి. సదానందన్, లలిత సంగీతము, 7-00 తెలుగు వార్తలు, 7-15 కన్నడ లోకగీతాలు, 7-30 సాహిత్య సందిపాహిత్య కార్యక్రమము, తపోవన సందేశము ప్రవచనము, కాటూరి వెంకటేశ్వర రావు, 7-45 రేడియో వార్తావాహిని, 8-00 మహా ప్రభువల్లభాచార్య ప్రవంగము (హిందీ) గోవర్ధనదాస్ మలాని, 8-10 విరామ సంగీతం, 8-15 హైదరాబాద్ వి వరలు, 8-55 ప్రస్తుతాంశము, 9-00 ఆంధ్ర వార్తలు, 9-15 ఉర్దూ వార్తలు, 9-30 ఆంగ్ల కార్యక్రమము, 10-00 శ్యామలాదేవి: ఖయాల్, 10-30 హైదరాబాద్ వి వరలు, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

89.42 మీ (8355 కిలోసైకిళ్లు)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వరలు, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (612) కిలోసైకిళ్లు)

8-00 హైదరాబాద్ ఎ వరలు, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసైకిళ్లు)

మ: 12-30 హైదరాబాద్ ఎ వరలు, 2-00 వాతావరణ సూచన, శాస్త్రీయ సంగీతము, 2-30 ప్రసారసమాప్తి

60.12 మీ (4990 కిలోసైకిళ్లు)

సా: 6-00 హైదరాబాద్ ఎ వరలు, 6-20 గ్రామ సంగీతము, 7-00 తెలుగు వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సంగీతోత్సవం, 9-00 అం-వా, 9-15 శాస్త్రీయ సంగీతం: చిత్తూర్ మల్లిహ్మాద్య విశ్వ, జి.ఎస్. బాల సుబ్రహ్మణ్యం, 9-30 సంగీతోత్సవము, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసైకిళ్లు)

ఉ: 6-30 శుభోదయం, తిరుప్పావై: ఎమ్. బాలమురళీ కృష్ణ, సప్తగిరి: ఎస్. గోపాలరత్నం, 6-35 ప్రసార తరంగిణి, 6-45 భక్తి రంజని, 7-00 తెలుగు వార్తలు, 7-15 వేణు విశేషం, 7-30 సంగీత కచేరి, 7-50 మంగళాల ఆగన్నాథ రావు వీణ, 8-00 అం-వా, 8-15 హిందీ వార్తలు, 8-30 విజయమూర్తి లక్ష్మి, 9-00 వార్తా సమీక్ష, 9-15 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 పేరంటం- శ్రీలక్ష్మి కార్యక్రమము, మేరీమిత గేయం, క్రిస్మస్ పండుగ, ప్రసంగం, పోలో మన్ రాజ్ మాతులు, మంగళం, 1-30 అత్యుత్తమ వెంకటేశ్వరరావు: వయొలిన్, 1-50 తెలుగు వార్తలు, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల రేడియో గోష్ఠి, ప్రత్యుత్తర వేదిక, నిర్ణయ నివేదిక, పండ్లతోటలు: వారిజ-పెంపకం, కీటక నిరోధము, కాలింగ్ పశ్చిమ, రూపకము, ప్రకటనలు, భరతం, హరికథ కథనము, 7-00 తెలుగు వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, [illegible] గేయం, విశేషాలేమిటి? దేశంగం విన్నపములు, 7-30 సంగీతోత్సవము, 8-05 ప్రస్తుతాంశము, 9-00 ఆం-వా, 9-15 ప్రసార తరంగ, 9-30 సంగీతోత్సవం, 10-35 సంగీతోత్సవం 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

నగరమున్సిపల్ కార్పొరేషన్ నిర్వహణ వ్యవహారాలు

తృప్తికరంగా లేవని సభ్యుల తీవ్ర విమర్శ

హైదరాబాద్, డిసెం 28

హైదరాబాదు మున్సిపల్ పరిపాలనపై నిన్నటి నగర కార్పొరేషన్ సమావేశ ప్రశ్నోత్తరాల సమయములో పలువురు సభ్యులు (కాంగ్రెసు సభ్యులతో సహా) తీవ్రముగా విమర్శించారు. కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ శ్రీ అజైద్ అహ్మద్ అనుబంధ ప్రశ్నలకు జవాబు చెబుతుండగా యీ విమర్శ జరిగింది.

శ్రీ దేవేంద్రపురి గోస్వామి (సోషలిస్టు) మున్సిపల్ పరిపాలన వ్యయీకరణం సాగటము లేకపోయారు. సమావేశంలో ఆదరేసే సమాచారం నిస్తున్నికి సంబంధించి లేదన్న అభిప్రాయాన్ని వ్యక్తముచేశారు. మున్సిపాలిటీకి చెందిన ఆయా శాఖాధికారులు కమిషనర్‌తోపాటు కార్పొరేషన్ హాలులో వుండి హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషను చట్టంలోని 122వ సెక్షన్ క్రింద వారు సభ్యుల ప్రశ్నలకు సమాధానము చెప్పటము జరిగేదన్నారు. డిప్యూటీ కమిషనర్‌కు సభ్యుల ప్రశ్నలకు జవాబులు చెప్పే అధికారము గతంలో యివ్వలేదు. ఈ కారణాన ఆయన ప్రశ్నలకు సమాధానంచెప్పే వీలులేదన్నారు ఆయన. కమిషనర్ పెదవులోపు డగా ఆయనస్థానే సభ్యుల ప్రశ్నలకు జవాబు చెప్పటకు అవసరమయ్యే అధికారం తనకివ్వబడిందని డిప్యూటీ కమిషనర్ చెప్పారు. ఆయా శాఖాధికారులు సమావేశానికి హాజరుకాని సమయంలో వారికి సంబంధించిన అంశాలు నుంచి ప్రస్తావించరాదని క్రింద టి సమావేశంలో మేయర్ యిచ్చిన రూలింగ్ దృష్ట్యా నేడు యీశాస్త్రక్రమం సాగిరాదన్న పాయింట్ ఆర్డరును శ్రీ గోస్వామి లేవదీశారు. సమావేశానికి హాజరుకాని ఆయాశాఖ అధికారులు కార్పొరేషన్ హాల్ లోని తమ స్థానాలను ఆక్రమించిన తర్వాత నిన్నటి సమావేశ కార్యక్రమం కొనసాగింది.

నిజాం నవాబు తన దైవస్థితిని వివరిస్తూ హౌస్. యం. పి. చట్టములోని 281వ సెక్షను క్రింద ఆస్తిపన్ను నుంచి తనను మినహాయించవలసిందని యెన్నడూ ఎలాంటి దరఖాస్తు పెట్టుకోలేదని డిప్యూటీ కమిషనర్ శ్రీ దేవేంద్రపురి గోస్వామి ప్రశ్నకు జవాబు చెప్పారు. నిజాం నవాబు స్థిరాస్తుల వివరాల జాబితా కార్పొరేషన్ వద్ద వున్నదని డిప్యూటీ కమిషనర్ సమావేశంలో వెల్లడించారు. వర్షే సమావేశంలో జాబితా వివరాలు తెలుపబడతాయని యీ సందర్భంలో వచ్చిన అనుబంధ ప్రశ్నకు జవాబు చెప్పారాయన.

సెంట్రల్ రిజర్వ్డు సెక్షన్‌లోని పైప్లు యేపిపోలేదని అయితే అవి యితర రిజర్వ్డులో కలిసిపోవటం మాత్రం జరిగిందని వాటిని గ్రామవద్ధతిలో వుంచటం జరుగుతోందని యీ పని పూర్తిఅయిన మీదట యివ్వడు కవచడని పైప్లు యెన్ని అన్నది లేంగలదని డిప్యూటీ కమిషనర్ మరో ప్రశ్నకు సమాధానం చెప్పారు. ఈపని పూర్తి కావడానికెంత కాలం పడుతుందన్న ప్రశ్నకు కొద్ది కాలం పడుతుందని ఆయన తెలిపారు. పైలుపోయి పట్టు కోర్టులో కేసు నడుస్తున్నదా అన్న ప్రశ్నకు యీ అంశంపై అవి కోర్టులో వున్నదికనుక దానిగురించి జవాబు చెప్పటానికి వీలులేదన్నారు. ఈ సందర్భ లో వచ్చిన మరోప్రశ్నకు డిప్యూటీ కమిషనర్ బదులు చెబుతూ పోయిందనుకోన్న పైలు మళ్లీ చోట వుండవచ్చునన్నారు.

వి. డబ్ల్యు. డి. శాఖ ఆధీనంలో యెన్ని రోడ్లు వున్నాయన్న సంగతి యీ తరుణంలో చెప్పకూడదని శ్రీ జాకర్ ఖాన్ ప్రశ్నకు సమాధానమిచ్చారాయన.

క్రిందటి నెల 27న మున్సిపల్ స్టోర్సులో చోరీ జరిగిందన్న విషయాన్ని డిప్యూటీ కమిషనర్ అంగీకరించారు. అక్కడ మోటారు పార్టులు దొంగిలించబడ్డాయన్నారాయన. ఒక మెకానిక్, ఇంజన్ డ్రైవర్ క్లీనర్ సస్పెండ్ చేయబడ్డారని వారిపై తగు చర్యలు తీసుకోబడుతుందని ఆయన తెలియజేశారు.

నగర వార్డు వర్కు శాఖను స్వాధీనంచేసుకొనే విషయంలో ప్రభుత్వము విధించిన షరతుల దృష్ట్యా కార్పొరేషన్ ఒక పథకాన్ని రూపొందిస్తున్నదన్నారాయన.

జంటనగరాలలో ఆస్తిపన్నుపై సర్‌ఛార్జి విధింపు సమస్య

జంటనగరాలలోని ఆస్తులపై పన్నుకు పైసర్‌ఛార్జి విధింపునకు సంబంధించిన విషయాన్ని కార్పొరేషన్ స్థాయీ సంఘం పరిశీలిస్తున్నదని నిన్నటి కార్పొరేషన్ సమావేశములో డిప్యూటీ కమిషనర్ శ్రీ అజైద్ అహ్మద్ వెల్లడించారు. నగర మేయర్ రాణి కుముదినీదేవి సమావేశానికి అధ్యక్షత వహించారు.

1958 నుంచి సర్‌ఛార్జి వెల్లడించని అస్తులున్నవారికి కార్పొరేషన్ యేపర్దతి ప్రకారం నోటీసులు జారీ చేసిందని గోస్వామి సమావేశములో ప్రశ్నిస్తూ యింతవరకు యీ విషయాన్ని సమావేశం దృష్టికి యెందుకు తీసుకురాలేదన్నారు. ఈ అంశంపై డిప్యూటీ కమిషనర్ యిచ్చిన జవాబుపై సమావేశంలో సభ్యులలేవనెత్తారు. అనుబంధ ప్రశ్నలు వేయబడ్డాయి.

శ్రీ కె. లక్ష్మీనారాయణ (ఇండిపెండెంటు) పర్‌ఛార్జి విధింపు గురించి పూర్తి వివరాలు యివ్వవలసిందని డిప్యూటీ కమిషనర్‌ను కోరుతూ యిలాంటి ముఖ్యమైన విషయాలన్నీ సభ్యులకు తెలుపకుండా వుంచటం జరుగుతోందన్న అభిప్రాయాన్ని వెల్లడించారు. ఈ అంశంపై వివరణ యివ్వడానికి వ్యవధి కావాలని డిప్యూటీ కమిషనరు చెప్పారు. ఈ సందర్భంలో మేయరు జోక్యం కల్పించుకొని యీ అంశంపై పూర్తి వివరాలను వచ్చే సమావేశంలో అందచేయవలసిందని డిప్యూటీ కమిషనరుకు సూచించారు.

చెరకు సలహా సంఘం ఏర్పాటు

హైదరాబాద్, డిసెం 23

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ క్రింది సభ్యులతో చెరకు సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది.- వ్యవసాయ శాఖా మంత్రి, పరిశ్రమలశాఖామంత్రి, సహకారశాఖామంత్రి, వ్యవసాయశాఖ డైరెక్టరు, వాణిజ్య, పరిశ్రమలశాఖ డైరెక్టరు, సహకార సంఘాల రిజిస్ట్రారు, శ్రీ ఆర్.వి.ఆర్.రంగారావు, ఎం.పి. లొట్టిపల్లి, శ్రీ పి. మదర్సన రాజు, విశాఖపట్నం, శ్రీ ఎస్.వి.పి. వి.సత్యనారాయణరావు శ్రీసర్వారాయ షుగర్ లిమిటెడ్, చెల్లూరు, శ్రీ ఎం. హరిశ్చంద్రప్రసాద్, కణుకు, శ్రీ ఎం. సీతారామారావు, ఉయ్యూరు, శ్రీ కె. రఘువీరారెడ్డి, చిత్తూరు, శ్రీ డి.వి.జి. కృష్ణమూర్తి, మక్కర్ నగర్, శ్రీ ఆర్.ఎల్.ఎస్. పూర శ్రీకాకుళం, శ్రీ బంగారరాజు, విశాఖపట్నం, శ్రీ వి. ముత్యాలరావు, ఎం.ఎల్.ఎ. పెద్దాపురం, శ్రీ కాశాని వెంకటరత్నం, ఎం.ఎల్.ఎ. శ్రీ యార్లగడ్డ అంజిబాబు ప్రసాద్, తల్లపల్లి శ్రీ వి. రాజారెడ్డి, వల్లిపేరు, లక్ష్మీకాంత్, లోధర్ 1

చెరకు పరిశ్రమ డిప్యూటీ కమిషనరు యీ కమిటీకి ఎక్స్-అఫిషియో కార్యదర్శిగా ఉంటారు. వ్యవసాయ శాఖామంత్రి యీ కమిటీ ఎక్స్-అఫిషియో అధ్యక్షులుగా ఉంటారు. ఈ కమిటి కాలపరిమితి మూడేళ్ళు. అయితే అవసరమనుకుంటే ప్రభుత్వం యీ కమిటిని యీలోపలే ఉత్తర్వు ద్వారా రద్దు చేయవచ్చు. 1963 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ చెరకు చట్టములో నాల్గవ విభాగంలో పేర్కొన్న అంశాల విషయములో యీ కమిటి సలహాలిస్తుంది.

ఆకాశవాణి హిందీ వార్తా ప్రసారాలు

న్యూఢిల్లీ, డిసెం 23

ఆకాశవాణి హిందీ వార్తా ప్రసారాల సలహా సంఘానికి మరో ఇద్దరు సభ్యులను నియమించారు. వారిలో పూనా సాహిత్యపరిషత్ కార్యదర్శి శ్రీ విఠల్ శోర్ వాగాయణ్, కాశీ విద్యాపీఠానికి చెందిన శ్రీ విశ్వనాథ్ శర్మ. హిందీ వార్తా పరిశీలనలో ఉపయోగించే భాషవిషయమై సలహా యివ్వడానికి కేంద్రీయ సమాచార శాఖ మంత్రి ఆ సంఘాన్ని వెంటనే వేశారు శ్రీ శ్రీ వర్మాళ ఈ సంఘ అధ్యక్షుడు.

అఖిల భారత విద్యార్థి పరిషత్ సంపాదక మహాసభ స్థాయీ సంఘ సమావేశం

న్యూఢిల్లీ, డిసెం 23

అఖిలభారత విద్యార్థి పరిషత్ సంపాదకుల మహాసభ స్థాయీ సంఘ 9వ సమావేశం వచ్చేనెల 6వ తేదీ నగలు 11 గంటలకు యిక్కడ మహాపరిషత్ కార్యాలయంలో జరుగుతుందని సంస్థ కేంద్ర కార్యాలయం నుంచి నిన్న ఒక ప్రకటన విడుదలయినది.

హిందీ సాహిత్యపరిచయం:-

ఆధునికకవి- మైథిలీ శరణ్‌గుప్త

శ్రీ జి. నారాయణ

విశాలమై, నదుల ప్రవాహాలు మిట్టలను వల్లములను యెగుడుదిగుడులను యెక్కుచూ దిగుచుపోయి సముద్రములో పడినందువల్ల సమృద్ధమైన సాగరమటుల హిందీ సాహిత్యము విశాలమై బహుముఖాలుగా సమృద్ధమవుతూ రాష్ట్రీయత నుదుకొనుచున్న యీ రోజులలో శ్రీ మైథిలీ శరణ్ గుప్త జాతీయ మహాకవియై ప్రశస్తిగాంచి తమ కొక ప్రముఖ స్థానాన్ని నిర్మించుకొన్నారు.

వీరి జన్మస్థానము ఝాన్సీ జిల్లాలోని చిరగాంవ్. ఒకనాడు భారతదేశానికి నలుబది కోట్ల సమస్యలున్నవన్న నాయకుల వాక్కును పరిష్కరించుటకు యేకైక మార్గమైన సాహిత్యముద్వారా భారతీయులలో ఏకత్వమును స్థాపించుటకే వీరి చిరత వస్సంతకమైనది. జ్ఞాన వయోవృద్ధులయినప్పటికి ద్వివేది యుగమునుండి నేటి వరకు సాహిత్య సృజనమునందే నిరతులై యున్నారు. అంతర్వాహినియై గంగా యమునలలో సరస్వతి నోలె వీరి కవితల్లో జాతీయతనివదిస్తుంటుంది. మహోన్నతులైన సాహితీస్రష్టలదేశపాశ పెంపొందుతుందనిదాని కాహాతు పెరుగుతుందన్న ఉక్తి శ్రీ వారి సాహిత్య సేవలే నిరూపిస్తాయి తప్పటడుగులు వేయుచూ వచ్చీరాని మాటలను మాట్లాడిన ఢీల్లీకి మాట లను చేర్చిన శ్రేయస్సు వీరికే దక్కినది.

భారతీయ సంస్కృతిమీద వీరికున్న శ్రద్ధ, పూజనీయత గౌరవప్రపత్తులు వారి కావ్యాలలోని ప్రతి కవితలోనూ ప్రతిధ్వనిస్తుంటాయి. భాషమీద కవికి మిక్కిలి యధికారము కలదు. వారు శబ్దములకు నిధివంటి వారు, భావానుగుణ్యంగా భాషను మలుపుకొనే శక్తి వారికి ఉగ్గుపాలతో నేయబడినది, వార్తాలాపములు సంపాదములను ప్రవేశపెట్టే వర్ధతులు హృదయ స్పర్శకములు. దాని వలన పాఠకుని హృదయానికి కావ్యానికి యెగతెడకుండా శోభింపు కలిగి యుంటుంది. అనుప్రాసలన్న వీరికి ప్రేమకి యెక్కువ. ఛందములలో హరిగీతిక కూడ వీరి ప్రీతికి పాత్రమైనది. హరిగీతికనోలె వీరి కావ్య క్షేత్రము కూడా కోమలమై సన్నివేశములమై మలయానిలాలు వీస్తూంటుంది. విలక్షణమైన కల్పనలచేత మంగళ మయతను ప్రతిపాదించి, మనోహర సౌందర్యము చేత పాఠకుల హృదయాలను రంజింపజేసే ఉత్తమ గుణాలు వారికవితల్లో ధారగా ప్రవహిస్తుంటాయి. అటవటకవితల్లో ఓజోగుణ ప్రభావముండినప్పటికి యెక్కువగా వీరి కవితల్లో మాధుర్య ప్రసాద గుణాలనే దర్శింపగలము. ఈ గుణాలను ప్రతిపాదించడము వలన పాఠకునికి కావ్యాలను హృదయంగమము చేయగలగడానికి సౌలభ్యము లభిస్తుంది

సాకేత్-గుప్త తి రచనల్లో సాకేత్ మిక్కిలి ప్రశస్తిగాంచి అమరత్వాన్నందుకొన్నది. మానవ పథామను త్రొక్కిన శ్రీ వారి యీ కావ్యమతి హిందీ సాహితీ సరస్వతికి సౌందర్యాన్నమర్చి కొంత విలక్షణ తను ప్రసాదించింది. మొట్టమొదట రవీంద్రుని దృష్టి కావ్యాపేక్షిత పాత్రల మీదికి మరలింది, ఆ చైతన్యమే శ్రీ వారి సాకేత్ సృష్టియగు. ఇందులో వాల్మీకి కావ్యలేక మపేక్షింప బడిన యూర్మిలా యుక్కృష్టత నిరూపింపబడింది. ఈ కావ్యములో మనస్సును మోహింప జేసి ముగ్ధులను జేసే సంయోగ శృంగారపు దృశ్యాలు సౌందర్యము చేత రూపుకట్టించబడినవి సంఘటనలను వర్ణించేటప్పుడు యాదలి భావ్యతి రమ్యతలు మన కన్నులకు మెరుపు నాట్య మొనరించుచున్నటు లుండును. ప్రకృతి వర్ణలో యూర్మిళా లక్ష్మణుల కలయిక్కల్లాంటివి యుదాహరణములు.

"రాధేసింహద్వార్ పర్ అబ్ తు సూనా, కానూరీ రసరాగ్ కీ తీ అజ్ రహీ, అనుకూల్ కర్ కాన్ పుకారా రహా హై

ప్రతిసే అవేగమాయీ మిలా, బార్ హార్డిక్ హాస్ అ[illegible]మే ఖలా ముస్కురాకర్ అమృత్ బరసాతీహుయీ, రసికతామే సరసాతీహుయీ"

రాధసింహద్వారము కడనింకమా విన్నగ్రోవి రసరాగిణిలో వినవస్తున్నది. పంజరములోనున్న చిలుక దాన్నమరిస్తోంది. చిరునగవులో నమ్మకాన్ని వర్షింప జేస్తూ రసికత్వములో మరపాన్ని పోసి నరనవ్వ మునరించుచూ యూర్మిళ మాట్లాడుతుంది. వారికలయిక స్థితిలో ఆవేగ మువలెముంది.

ఇందలి నవమసర్గ చిరిత్రము. ఇందులో యువకుడు [illegible] ద్వారకు [illegible] శ్రీ గుప్తకి, విప్రవాసర్గనలను కడుమెలకువతో మార్మికంగా చిత్రించారు. ఊర్మిళ పరమ పవిత్ర ప్రేమ పరాకాష్ఠందుకొన్నది. ఆమెతన మానవ మందిరములో పతిరూపమును ప్రతిష్ఠించుకొని పూజిస్తుంది. ఆత్మనిరోదనము కేసుకొంటుంది. కవినిజమైన ప్రేమ స్వరూపాన్ని తలపడము, దీపములో దర్శింప జేస్తారు. ప్రాణంచిక వణి గృహస్థితిలో యూర్మిళా హృదయము దగ్ధమైపోతుంది. ఈ క్రింది పద్యములోని నిష్కామప్రేమను ప్రతిపాదిస్తాడు.

"జగతీవణిగ్వృత్తిపై రఖ్ తీ
ఉసీచాహ్ కీ తీస్ పరఖ్ తీ
కామ్‌నహీ, పరిణామ్ నిరఖ్ తీ
ముఝే యహీ ఖల్ కాహై
దోనో, ఓర్ ప్రేమ్ ఫల్ కాహై"

దివస్ సంగ్ కలహ్ కీ
జలాన్‌కా, జీత్ సత్యసీ,తమ్‌కో
యశోధర- ఈ ఖండకావ్యము భారతీయ సంస్కృతి వాహారముగా నేడుకొని నడిచింది. లోకములైన ఈ ప్రపంచము బుద్ధునికి విరక్తి కలిగి యిల్లువదలి వెళ్ళినతదుపరి యశోధర మానాత్మ్యము నిరూపింప బడింది. యశోధర తన పతి దేవున్ని స్మరిస్తూ విలపిస్తుంది.

"మేరే పాసవిలాస్ క్యాభాగ్య,
హామే, రఖ్ పాయే
దృష్టిమార్గ సేనికల్ గయేఖేతుమ్
రస మన్‌మన్ ఛాయే"

అబలల జీవిత దశను కవి యూర్మిళతో నిలా పలికిస్తాడు.

"అబలా జీవన్ హాయ్ తుమ్హారీ
యహీ కహానీ,
ఆంచల్ మేహై దూధ్ ఔర్
ఆంఖోంమే పాఏపానీ"

వారి యొక్క మధురమూర్తిని గుప్తగా రతిసుందరంగా వర్ణించారు, యశోధర తనసమీపాన్ని రావాలున్నిని దర్శించి తృప్తి పొందుతుంది.

"యహ్ పోటాసా ఫౌవా కిత్ వా
ఉజ్జ్వల్
కైసా కోమల్ క్యాహి మధుర
వతాపీ
క్యోం వహాం సూరోకీ! గావూం మైలగాముఝే యహీ పోటోవా"

ఈకవితలో స్త్రీహృదయపు నిర్మల అభివ్యక్తి చూపించబడింది. పాకేట్‌లోని నవమవర్గయొక్క పరివర్తిత సంస్కరణమయి యీకావ్యం వారి కళకు చరమ విశ్వాసమయినది.

భారత్ భారతి-జరిగిన కాలాన్ని జరిగేకాలాన్ని పరిపోల్చుకుంటూ భవిష్యత్తునుగూర్చి ఆలోచించేటప్పుడు నేటి విషమపరిస్థితులమీద వారికి అనిర్వచనీయమైన దుఃఖముకలుగుతుంది. తనయీదు: కాన్నే "భారత్ భారతి" రూపంలో భారతీయుల చేతుల్లో పెట్టి కొంత ఊరడించారు.

ఈకావ్యము సహృదయ పాఠకులకు జాతీయాభివృద్ధికి వైతన్యాన్ని ప్రసాదిస్తుంది. కవిహృదయముముండి నిసృతమైన యీకావ్యాలు పాఠకుని మనస్సులో ఆందోళన కలిగించి అతనిని అభ్యుదయము వైపుకు తీసుకెడుతాయి.

"హాలేఖనీ హృత్పత్రవర్ లిఖ్ తీ
తుఝేపై యహ్ కథా
జగ్ జాయ్ తేరీనోక్ సే సోయేహుయే
యేహోం భాగ్ జో"

అధునిక విద్యమవట్టిన గతిని తత్పరిణామాన్ని కవి యిలావర్ణిస్తాడు.

"వహ్ అధునిక్ విద్యా కీవిధి
ప్రాప్తి కుఫర్ కర్ సభ్
లాభ్ క్యా, బస్ క్లర్క్ బన్
కర్ పేట్ అపనా భర్ సభ్"

లిఖ్ తేరహో జో, నిర్ ఝుకా,
మన్, అఫసరోం కీ గాలియాం తో, దే,
వ కాంగ్రి, రాజ్ కో దౌడోటియాం
ఘర్ వాలియాం"

శ్రీ వారి వాక్కులు అక్షరాలా నిజమై, ఆఫీసులో పనిచేసే క్లర్కుని స్వతంత్ర విచారమంటూ అవడానికి అవకాశాలేలేవు. ఉదయములేచియున్నవీ లేనివీ నువ్వూ వవ్వూ తెచ్చుకొని వాళ్ళకి కూడా కలిగింది తినేసరికి సరిగ్గా తొమ్మిదిన్నర అయికుంది. పిటీ బస్సులో కూర్చుంటే అది పదిన్నరకు ఆఫీసులో దిగబెడుతుంది. పరిశరదా యింక అతనికి తలెత్తడానికి వీల్లేకుండా కట్టలు కట్టలుగా పనిరాసీలు ఫైల్సన్నీ పేర్చుంచేసి పెడతారు. యింకెక్కడ తలెత్తగలడు. అవలు నావలె యెవరైనా కొంచెము సంగీత మో సాహిత్యాల పిచ్చికలిగిన వారుంటే అవలు అలాంటివాటి కవకాశాలేయుండవు. ఒకవేళ అన్నివసలు త్వరత్వరగా కడు మెలకువతో చేసుకొంటూ ఆఫీసులో పుస్తకం పట్టుకున్నట్లయితే ఆఫీసర్లు క్లర్కుల్ని తిడతారు. దానితోడు డిపేలు రిమార్కులూ అవీయివీ అయి పస్పెండ్లు డిస్మిస్‌లుకూ అనేపరిస్థితి వచ్చివడుతుంది. దీన్ని, యీకముదు కావ్యాన్ని గురించి ఆలోచిస్తే ఉన్న అభిరుచులు కాస్తా దానంతటవే మాయమై పోతాయి. అలాగే పోతే జీవితము గడవడమనదుగదా.

వరే ధైర్యంగా వరలుకుదామనుకుంటే ముందు అడుగువెట్టే స్థలం చూచికదా అడుగుపెయవలసింది. గోడి దివాల్లో చదువు, యేదోకొక విధంగా పొట్టనింపుకొనేదానికి సాధనమైంది. తలెత్తకుండా నిరంతరం పని చేస్తూ ఆఫీసర్లకిట్లు తిట్టూంచేసే మన గృహిణులు రెండు మెతుకులు వెయ్యగలుగుతారు. మళ్ళీ చావురిస్తుంది కష్టపడి మన కాళ్ళపైన మనము నింతోని పనిచేసుకొంటే దానికి మాము వేర్పుకొంటున్న విద్య మనకుతోడ్పడుటలేదు. మనలను కానివలుగా పరావలంబకులుగా చేతకాదా జ్ఞాన శూన్యులుగా అలవాటుపడిన యంత్రంలాగా పనిచేస్తే క్లర్కుగా మరు నేర్పుకొన్న విద్యమనకుతోడ్పడుతుంది. ఇంతకానివలుగా ప్రతికేదానికంటే బ్రతకడానికేమిటి, నోరులేని కోట్ల జీవకానులు బ్రతకడములేదా? మరి "మాన ఈజ్ ది బ్యూటీ ఆఫ్ రిక్రియేషన్" అనియన్నారే, దానికి మనము నిదర్శనములేమా?

ఝుంఝార్-ఇందులోకవి ఆత్మా పరమాత్మల మధుర సంబంధాన్ని జోడిస్తారు, కవి రామభక్త వైష్ణవులు. ఈఖండకావ్యము రహస్యవాదకవితల సంగ్రహము. ఇందులోకవి సగుణభక్తిని ప్రతిపాదించారు. ఈ కవితల్లోకూడా కవి భారతీయ భక్తి పరంపరనే ప్రతిష్ఠింపజేశారు. భారతీయ ధర్మము మర్యాద అప్పుగ్రుద్ధి పట్టుగరడుతుంది.

"అబ్ తీ ఆంఖ్ మిదేనీ ఖేలీ, బార్ బార్ తుమ్ ఛిపో
బార్ మై ఖోజూం తుమ్హే ఆశేపీ"

దాగుడుమూత లాడడము. నీవు దాగుకొనడము నేను ఒంటరిగా నిన్ను వెదకడము ఇటువంటివన్నీ రహస్యవాదధోరణములు కాకా-శ్రీగుప్త ప్రతిభ యుగాన్నమనరించేదానికి ప్రయత్నిస్తూవచ్చారు. తనయెదుట నున్న ప్రతిదీ స్తువుమీద తనకళలన్ని నడిపిస్తూ వచ్చారు. కవి భారతదేశమునుండి అరవ, హిందువులనుండి అరబ్బులవరకువస్తారు. "అవధ్" అనే పవిత్ర మయి కాయి స్థానం కలిగి ముఖాగా దాని స్వస్థానములో చేర్పుటకు ముస్లిములు తమకుతాము ప్రతియొక్కరూ యోగ్యులనుకొని యి తరులన యోగ్యులని తగాదాలు ప్రారంభించారు అప్పుడు మొహమ్మదు పల్కి

"ఇబ్రుసుమక సోచోటుక్ మౌన్
బడా కౌన్ చోటా హై కౌన్"

ఈవిధంగా హిందూ ముస్లిమ్ సమస్యను కూడా పరిష్కరించే దానికి ప్రయత్నించారు.

శ్రీ వారిది నిరంతరమూ తన యశోధనమైన ప్రతిభచే సాహితీసేవ చేస్తూవచ్చారు. వీరు ఖండకావ్యాలు గీతికావ్యాలు అనేకంగా రచించారు. వీటిలోనున్న భావప్రభావములుకొన్ని యితివృత్తాత్మకములు. వీరిపై చెప్పిన కావ్యాలేకాక యింకా అనేకము రచించారు. మూలగ్రంథాలే కాక వీరాంగన, మేఘనాధవధ, ఉమర్ ఖయ్యాముడు కాయిలు యితర కావ్యములుండి కూడా అనువదించారు. వీరిని మంగళా ప్రసాద పారితోషకముతో ప్రభుత్వమువారు సన్మానించారు. జాతీయ కవితల మధుర గాయకులైన శ్రీగుప్తగారి కవితలు ప్రజల్లో ఒకనూతన చైతన్యాన్ని ప్రసాదిస్తాయి.

పంచాయతీ అధ్యక్షుని తొలగింపు

హైదరాబాదు, డిసెం 23

గుంటూరుజిల్లా గుంటూరుతాలూకాలోని వెంకటకృష్ణాపురం పంచాయతీ అధ్యక్షుని పదవినుంచి శ్రీ అమ్మిశెట్టి సుబ్బారావును 25-12-1962వ తేదీనుంచి తొలగిస్తూ గుంటూరు రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు ఉత్తరువు జారీచేశారు.

టెండర్ నోటీస్ నెం. 12

టెండర్లను వంపు తేదీ పొడిగింపు

హైదరాబాద్ (అం.ప్ర.) లోని కూకట్‌పల్లి వద్ద సింథెటిక్ డ్రగ్స్ ప్రాజెక్టు ఫ్యాక్టరీ ప్రదేశములో సబ్‌స్ట్రక్చర్ ఆర్. సి. సి. పైల్ ఫౌండేషన్‌తో అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ నిర్మాణముకొరకు టెండర్లు పెట్టదలచిన కంట్రాక్టర్లు టెండర్లను వంపవలసిన అఖరు తే

మ్యూజియముల సలహా మండలి సిఫార్సు

బొంబాయి, డిసెం 28

మ్యూజియముల నిర్వహణరంగములో నిపుణుల కొరతమతీర్చేందుకు గాను ఆ రంగంలో స్థిరపడివనిచేస్తున్నవారు పరిశోధనలు సాగించడానికి, యువపరిశోధకులుఆమోదించబడినసంస్థలలో ఇమోదించబడిన పరిశోధనలను పాగించడానికి తోడ్పడేందుకుగాను నెలకు 250 రూపాయల విలువయిన స్కాలర్‌షిప్పులను బహూకరించాలని కేంద్ర మ్యూజియములసలహామండలి సిఫార్సు చేసింది. దీనికితోడు, యీ స్కాలర్‌షిప్పులు పొందిన వారికి ప్రయాణపు ఖర్చులకింద సాలుకు వెయ్యి రూపాయలూ, సాధనసామగ్రి సమకూర్చుకొనేందుకు రూ. 500లూ కూడా యివ్వాలని ఆ మండలిసిఫార్సు చేసింది.

నిన్న ఉదయం యిక్కడ జరిగిన యీ సలహా మండలి సమావేశానికి కేంద్ర శాస్త్ర పరిశోధనల, పాంపర్యాటిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి, శ్రీ వి. శె. ఘోష్ అధ్యక్షత వహించారు.

---

14 వ సంయుక్త వారం
రాజలక్ష్మి ప్రొడక్షన్స్:
రక్త సంబంధం
దర్శకుడు: వి. మధుసూదనరావు
సంగీతం: మంటపాల
కమల్ - హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.
ప్యారడైజ్ - సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-30.
—యునైటెడ్ యాక్టర్స్ రిలీజ్.

నేడే చూడండి
డి. వి. యస్. ప్రొడక్షన్స్:
పెళ్లి పిలుపు
(తెలుగు)
దర్శకత్వం: ఎ. ఎస్. రావు
కథ: యస్. టి. రామారావు, దేవీ, రేలంగి, గిరిజ, రమణారెడ్డి, వి.యస్ ఆర్ కళ్యాణం, సూర్యకాంతం.
సాగర్ - హైదరాబాద్
ఆటలు. 6-00, 9-30
—పూర్ణారిలీజ్.

టీచర్ల సమస్యలు పరిశీలించబడతాయి

జిల్లా విద్యాశాఖాధికారి హామీ

హైదరాబాదు, డిసెం 28

సుల్తాన్‌బజార్ ఉన్నతపాఠశాలలో డిసెంబరు 20 న స్టేట్ టీచర్స్ యూనియన్ నగరశాఖ ఆధ్వర్యమున జరిగిన సభయందు నూతన విద్యాశాఖాధికారి శ్రీ వి. సోమసుందరము స్వాగతసభలో ప్రసంగించుచూ ఉపాధ్యాయుల సమస్యలు, సంక్షేమంపట్ల ప్రత్యేకశ్రద్ధ వహిస్తానని యు, ఉపాధ్యాయులు అన్యాయముల కు గురికావకుండ చూస్తానని యు హామీ యిచ్చారు. సభకు శాసనమండలి సభ్యులు శ్రీ వి. వి. రాఘవాచారి అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయుడు రక్షణకృషిలో తగు నాయకత్వము వహించి, గ్రామాల అభ్యుదయమునకు పాటుపడాలని శ్రీ రామకృష్ణాచారి ఉద్బోధించారు. నగర పరిషత్ అధ్యక్షులు శ్రీ బి. యల్. శాకూరు సన్మాన పత్రము చదివారు. రాష్ట్ర సంఘపు ప్రధానకార్యదర్శి శ్రీ ఆనందరావు తోటానగరములోని ఉపాధ్యాయులు రాష్ట్రపు మొత్తపు ఉపాధ్యాయులకు ఆదర్శముగ నుండవలెనని ఉద్ఘాటించారు. పరిషత్ కార్యదర్శి శ్రీ ఇ.వి. వరదరాజులు వందనసమర్పణము కావించారు.

సుల్తాన్‌బజార్ ఉన్నతపాఠశాలకు తకాదిశా అయిన ప్రధానోపాధ్యాయులు శ్రీ యస్. వి. శె. రామచారి కుకూడ స్వాగత పత్రము సమర్పింపబడినది.

సమాచారశాఖ కార్యక్రమాల సమీక్ష

హైదరాబాదు, డిసెం 28

గత నవంబరునెలలో సమాచార, పౌరసంబంధాలశాఖ నిర్వహించిన కార్యక్రమాలకు 3 37,600 మంది హాజరయ్యారు. డి.పి.ఆర్ ఒలు నిర్వహించిన 149 ఫిల్మ్ ప్రదర్శనాలను 1,19,150 మంది, 28 వస్తువు ప్రదర్శనాలను 45 700 మంది, 113 సంగీత, నాటక ప్రదర్శనాలను 1,07,850 మంది తిలకించారు. 118 బహిరంగసభలను వారు ఏర్పాటు చేశారు. 84,800 మంది వీటికి హాజరయ్యారు.

మల్లంపేటలో గొర్రెల దొంగతనం

అందోలు, డిసెం 23

అందోలు తాలూకా పాన్నపేట సమీపములో మల్లంపేట గ్రామంలో యీనెల పదవ తేదీ నలోయిన లక్ష్మయ్య తదితరుగొర్రెల కాపరుల ఇ. కుర్మదుర్గయ్య అనే ఆతడు అయిదు గొర్రెలు దొంగిలించాడని తెలుస్తున్నది. వీటివిలువ రూ. 150యుండును. యిట్టిగొర్రెలు పాన్నపేట కసాయివానికి విక్రయించి పారిపోగ ఈనెల 17న పాన్నపేట పోలీసు కాణాకు చెందిన పోలీసులు అనుమానితుని పట్టుకొని కేసుపెట్టారు. (మా. వి.)

అయ్యో రాత! ఏం చెప్పను! దిక్కుమాలిన పిల్లలందర్నీ పెంచేసరికి నాతల ప్రాణం తోకకి వస్తోంది. దానికి తగ్గట్టు మాఊళ్లో డాక్టరమ్మ, పోలీసు పురుషుల్ని అలాంటివే. మాశరణాలయానికొక దిక్కుమాలిన కుర్రాణ్ణి పంపింది వాడిపేరు చిరంజీవి. విసిరేసిన కొసరువంకాయంత లేడు. లవ్వం చాలడం లేదని అడగడానికొచ్చాడు. వెధవని, తిరుగుబాటు చేస్తున్నాడని వెళ్లగొట్టేశాం. దానిపరితం ఏమైందో తెలుస్తా!
దర్శకత్వం తిలక్
చిత్తి తమ్ముడు
సంగీతం: పెండ్యాల.
దిల్‌షాద్ హైదరాబాద్. మనోహర్ సికింద్రాబాద్.
ఆటలు: 6-00 మరియు 9-30.
మరియు మార్కండేయ-వరంగల్

18 వ సంయుక్త వారం!
విశాల్ ప్రొడక్షన్స్ వారి:
మదనకామరాజు కథ
(తెలుగు)
కా: శాంతారావు, రాజశ్రీ, సత్యనారాయణ, రాజనాల, మీనాకుమారి.
రాహత్ మూసీ రాజాబ్. రీగల్ హైదరాబాద్. నూర్‌మహల్ అంబర్‌పేట్.
ఆటలు: 6-30 మరియు 9-30.
శివ వారం! శ్రీ ప్రభాత్ - నిజామాబాద్
—పూర్ణాపిక్చర్స్ విడుదల.

Edited printed and published by N. Nath Reddy M. A. for the Golkonda Publication Ltd at Golkonda Printing Press Hyderabad (A.P.)

రాష్ట్రప్రణాళిక పునః పరిశీలన ఆత్యయిక పరిస్థితిలో అనివార్యం

ప్రణాళికా శాఖామంత్రి డాక్టర్ చెన్నారెడ్డి రేడియో ప్రసంగం

హైదరాబాదు, డిసెంబరు 28

"శీఘ్రగతిని ఆర్థికాభివృద్ధిని సాధించడానికి ప్రణాళికా బద్ధమైన ప్రగతిమార్గమే సాధనమని గత దశాబ్దంలో అంగీకరించడం జరిగింది. ప్రణాళికా బద్ధమయిన అభివృద్ధి లక్ష్యాల సాధనకు నిర్దేశించబడిన జాతీయ ప్రణాళికలో అన్ని రాష్ట్రాల ప్రణాళికలు ఒక సమగ్ర సమైక్య భాగంగా విశిష్టమయిన పాత్రను వహిస్తున్నాయి. దేశములో ప్రస్తుతము యేర్పడిన ఆత్యయిక పరిస్థితి దృష్ట్యా అన్ని రంగాలలో ఆత్యధికోత్పత్తిని సాధించడానికి వీలుగా రాష్ట్ర ప్రణాళికలను పునఃపరిశీలించడం తప్పనిసరి అయింది. గరిష్ఠ పరిమితిరకు ఉత్పత్తిని సాధించడం. నేటికి ప్రాముఖ్యత యివ్వాలి వాటిని తిరిగి పరిశీలించడము అనే రెండు ముఖ్యోద్దేశాలతో రాష్ట్ర ప్రణాళికను పునఃపరిశీలించాలి" అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రణాళికలు, పంచాయతీరాజ్య శాఖామంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నిన్నరాత్రి ఆకాశవాణి హైదరాబాదు కేంద్రములో "ప్రస్తుత ఆత్యయిక పరిస్థితిలో రాష్ట్ర ప్రణాళిక" అనే విషయంపై ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

మంత్రి తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఇంకా యిలా అన్నారు. "ప్రథమంగా ప్రాముఖ్యత విషయం మాట్లాడవలసి వస్తే, పెక్కు కార్యక్రమాలను- అవి దీర్ఘకాలాభివృద్ధి ముఖ్యమయినా- వాటిని నిలిపివేయడముగానీ, తగ్గించడముగానిచేయాలి. నేడు దేశములోని క్లిష్టపరిస్థితి ఎదుర్కొనే మహత్తర లక్ష్యసాధనకయి ప్రతి రంగంలోనూ అవసరము కాని వాటికి, తక్కువఅవసరం వున్నవాటికి బదులుగా అత్యవసరమైన వాటి ఉత్పత్తికి ప్రాత్యక్షంగా తోడ్పడాలి.

"నిర్మాణంలో వున్న ప్రతి ప్రాజెక్టును దానివల్ల వచ్చే సౌకర్యాలను పెంపొందించే దృష్టితో సమీక్షించాలి. వీలయినంత త్వరగా అంటే ఒక పనిపక్షం, మహా అయితే రెండుసంవత్సరాల లోపల ఫలితాలనిచ్చే చిన్నరకం మధ్యరకం ప్రాజెక్టులకు ప్రాముఖ్యత యివ్వాలి. దీర్ఘకాలిక ప్రాజెక్టుల విషయములో వడలి వున్నవంటి, ప్రస్తుతం వున్నవాటినే గరిష్ఠ స్థాయి వరకూ వినియోగించడానికి అధికప్రాముఖ్యం నివ్వాలి. దీన్నే మరోవిధంగా చెప్పాలంటే వనరుల సృష్టికి, వాటి వినియోగానికి మధ్యపట్టే కాలవ్యవధి వీలయినంతవరకూ తగ్గించాలి. రక్షణ ఉత్పత్తులకు అధిక ప్రాముఖ్యము యిచ్చి విద్యుచ్ఛక్తి అభివృద్ధికి సంబంధించిన పథకాలను వెంటనే చేపట్టాలి.

రాష్ట్ర ఋణ విధానాన్ని సమీక్షించి, రాష్ట్ర ఆర్థిక సంస్థ, రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థల నుంచి వచ్చే ఋణాలను, సహాయాన్ని ముఖ్యముగా రక్షణకృషివైపు, ఉత్పత్తులవైపు మళ్ళించాలి. ఆమధ్యతరగతి పాంతికోద్యోగులు ఎక్కువ మంది అవసరం కాంట్రాక్టు ప్రస్తుతం వున్న పాంతిక నిపుణులను అన్ని స్థాయిలలో గరిష్ఠ పరిమాణంవరకు వినియోగించుకోవాలి. నిపుణులయిన పనివారి శిక్షణకొరకయి ప్రస్తుతమువున్న ప్రణాళికలను పెంపొందించాలి.

అధిక వ్యవసాయోత్పత్తులు

"ఉత్పత్తులను అధికం చేయడానికి వీలుగా ప్రణాళికను వినియోగించాలి. ఆహారోత్పత్తులు ద్విగుణీకృతం చేయడానికి విస్తృతమయిన కృషిని చేయాలి. కీలక ప్రాముఖ్యతగలరోడ్లు, వంతెనలుకూడా పటిష్ఠం చేయాలి. లఘుపరిశ్రమల వరుసలన్నింటిని గరిష్ఠ పరిమితిలో వినియోగించు కొని ఉత్పత్తిని అధికం చేయాలి. చేతివరిశ్రమల ఉత్పత్తుల ఎగుమతిని అధికం చేయడానికి విస్తృత ప్రాతిపదికపై చర్యలు తీసుకోవాలి. అత్యావశ్యకం కాని సాంఘిక సేవా కార్యక్రమాలకు సంబంధించిన పథకాల విషయములో నిర్దిష్ట విధానాన్ని అవలంబించాలి.

"పై అంశాలను దృష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్ తృతీయ ప్రణాళికలో కొన్నిమార్పులు చేయడం జరిగింది. అసలు కార్యక్రమాన్ని అమలరించి, ప్రణాళికా మూడవ సంవత్సరములో రూ. 85 కోట్లు కేటాయించినా, దానిని దాదాపు రూ. 50.00 కోట్లకు తగ్గించాల్సి వచ్చింది. అయితే యిది ప్రస్తుత (1968-69) సంవత్సరానికి కేటాయించిన మొత్తమే అవుతుంది. యీ పరిమిత కేటాయింపులోనే వ్యవసాయ ఉత్పత్తులకు ప్రాముఖ్యంగల చిన్నతరహా నీటివనరుల పథకాలకు ప్రస్తుత సంవత్సరంలో కేటాయించిన రు. 4.84 కోట్లను మరుసటి సంవత్సరానికి దాదాపు రూ. 7.00 కోట్లకు పెంచడము జరిగింది.

మూడవ ప్రణాళికలో చిన్నతరహా నీటివనరుల పథకాలకు కేటాయించిన రూ. 18.00 కోట్ల మొత్తాన్ని రు. 28.00 కోట్లకు పెంచారు.

అన్ని ముఖ్యపంటలకు సాంద్ర వ్యవసాయ కార్యక్రమాలు

"1968-64వ సంవత్సరములో వ్యవసాయ కార్యక్రమాలకు కేటాయించిన మొత్తాలను దాదాపు 50 శాతమువరకు హెచ్చించడము జరిగినది. నీటిపారుదల సౌకర్యాలు గానీ, వర్షాధారంగాని తప్పకుండా ఉండే ముఖ్య పంటలన్నింటికి సాంద్ర వ్యవసాయ పథకాలు అమలు చేయాలని మేము నిశ్చయించాం. అటువంటి ప్రాంతాలలో మొదటి సంవత్సరంలో పరిధిపంటకు 50 శాతం, రెండవ సంవత్సరములో 75 శాతం, ఆఖరు సంవత్సరంలో 100 శాతం ప్రాంతంలో అమలు చేయాలని ప్రతిపాదించాం. భూసార సంరక్షణ పథకానికి ప్రత్యేక శ్రద్ధ చూపడం జరుగుతుంది. ప్రణాళికలో యీ పథకానికి కేటాయించిన మొత్తాన్ని రూ. 168.00 లక్షల నుండి రూ. 406.00 లక్షలకు హెచ్చించడం జరిగింది. ప్రణాళికా కేటాయింపులకు మించి కేంద్ర ప్రభుత్వం అదనముగా రు. 2.00 కోట్లు ఇస్తామని వాగ్దానం చేసిన మొత్తాన్ని పై మొత్తములో కలుపడం జరిగింది.

"విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అధికం కావడము అత్యవసరం అనే విషయాన్ని గుర్తించడం జరిగింది. తదనుగుణంగానే మూడవ ప్రణాళికలో దీనికై కేటాయించిన రూ. 64.94 కోట్లను, రు. 68.84 కోట్లకు పెంచడంజరిగింది. 1968-64 వ సం. లో ప్రణాళికకు కేటాయించిన రు. 50.00 కోట్లలో రు 9 కోట్లు కేవలం విద్యుచ్ఛక్తి మాత్రమే కేటాయించారు. అయితే విద్యుచ్ఛక్తిలోర్డు ప్రణాళికద్వారా సేకరించడానికి అనుమతించబడినది. 4 కోటు ఇందులో కలపడం జరగలేదు. మత్స్య పెంపకమే, పాలపరిశ్రమలలో ఆత్యవసరంగా అభివృద్ధిని సాధించాల్సిన పథకాలకు అదనపు హెచ్చు మొత్తాలను కేటాయించడం జరిగింది. మత్స్య పరిశ్రమాభివృద్ధికి 150 శాతం అధిక మొత్తాలూ, పాల పరపథాలకు సంబంధించిన కేటాయింపులను రెట్టింపు మొత్తాలకు హెచ్చించడం జరిగింది. జాతీయ ఆత్యవసర పరిస్థితి దృష్ట్యా రోడ్ల అభివృద్ధికై ప్రస్తుత సంవత్సరంలో కేటాంచిన మొత్తాలకు మించి రు. 40 లక్షలు కేటాయించడం జరిగింది.

సాంకేతిక విద్య

"సాంకేతిక విద్యకు సరియైన ప్రాముఖ్యము యివ్వబడింది. డిప్లొమా హోల్డర్లకు పనివారికి శిక్షణ సౌకర్యాలను పెంపొందించడానికయి ప్రస్తుతం వున్న వాటికంటే యెక్కువ సౌకర్యాలు కల్పించ బడ్డాయి. ఇందుకై అదనముగా 31.0 లక్షల రూపాయలను కేటాయించడం జరిగింది. పెక్కుమంది పనివారికి శిక్షణ యివ్వడానికయి ఏడు పారిశ్రామిక శిక్షణ సంస్థలను ప్రారంభించడానికి నిర్ణయించాం. అందువల్ల రక్షణావసరాల ఉత్పత్తికి ప్రస్తుతం వున్నలోటు తీరుతుంది. దీనికి తోడుగా రాష్ట్రములో భౌతిక వ్యాయామం శిక్షణ, జాతీయ క్రీడాశిక్షణ పథకాలు అమలుపరచబడి, అదనముగా 24 వేల మంది యన్. సి. సి. కేడెట్లకు శిక్షణ యివ్వబడుతుంది. దీనితో పాటు వైద్య ఉద్యోగులకు శిక్షణగరపడానికయి అదనపు శిక్షణ కోర్సులను ప్రారంభించాలని కూడా చూస్తున్నాం.

"నాగార్జున సాగర్ వద్ద ప్రస్తుతం జరుగుతున్న పని దృష్ట్యా డామకు, కాలువలకు ప్రతిపాదిత 11 కోట్ల రూపాయలకు తక్కువకాని మొత్తాన్ని కేటాయించవలసి వున్నా, దీర్ఘకాలం పట్టే ప్రాజెక్టులను తగ్గించ డానికయి నాగార్జునసాగర్ డామకు 1968-64 లో కేటాయించిన 8 కోట్ల రూపాయల మొత్తాన్ని 5 కోట్ల రూపాయలకు తగ్గించడానికి ఎంతో బాధపడుతూ నిర్ణయించాం. అంతకన్నా ఇక వేరే గత్యంతరం లేదుమరి. తగినన్ని నిధులు కావలసినందున సాంఘిక సేవా రంగంలో ఎట్టి కొత్త పథకాలనుకూడా చేపట్ట కూడదని నిర్ణయించాం. సాధారణ విద్య విషయంలో కూడా వెమ్మదిగా పోయేకన్న వేరేమార్గం లేదు.

"ఇక పోతే అన్ని రంగాలలోని కార్యక్రమాల అమలులో చెప్పుకోదగినంత అభివృద్ధిని సాధించాలి. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, ధరల స్థాయిలు, సరఫరాలు మొదలైన విషయాలనుకూడా నిశితంగా పరిశీలిస్తూ వుండాలి, అంతర్గతమైనవనరులను పొదుపులనుజాతీయ రక్షణ బాండ్లు, రక్షణ డిపాజిట్ సర్టిఫికెట్లు, ప్రీమియం బహుమతి బాండ్ల ద్వారాసమీకరించడానికి శాశక్తులా కృషిచేయాలి. చెల్లించబడకుండావున్న ఋణాలు, పన్నుల బకాయిల వసూళ్ళను త్వరిత గతిని వసూలు చేయాలి.

"రాష్ట్ర ప్రణాళికకు కావలసిన 8.5 కోట్ల రూపాయల సేకరణకు "తప్పనిసరి"యైన 58 కోట్లరూపాయలకు తక్కువకాని మొత్తాన్ని త్వరిత గతిని సాధించడానికి అదనపు పన్నుల చర్యలను తీసుకోవాలి. లేకపోతే ప్రణాళిక యొక్క ప్రమాణాన్ని తగ్గించవలసి వుంటుంది. యెంతో పరిజ్ఞానం వున్న ప్రజలలో కూడా యీ విషయాన్ని చాటి చెప్పవలసిన అవసరం వుంది. ప్రజలు సముచిత రీతిలో త్యాగాలు చేస్తేనే తప్ప అభివృద్ధి సాధ్యం కాదు.

గట్టిపొదుపరితనం

"నిర్మాణాలలో పొదుపుమాత్రమే కాక అన్ని విధాలయిన ఖర్చులలోను ఖచ్చితమయిన పొదుపరితనాన్ని అవలంబించాలి. జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులు, పంచాయతీలు, మునిసిపాలిటీలు, యితర సంస్థలలోని యంత్రాంగాన్ని, వాయత్వాన్ని, పునర్నిర్మించి, నేటి పరిస్థితులకు అనుగుణంగా పటిష్ఠం చేయాలి. అయితే యీ బాధ్యత కేవలం పరిపాలకులు, రాజకీయనాయకులపైమాత్రమే లేదు. ముఖ్యంగా ప్రస్తుత పరిస్థితులలో అతి ముఖ్యమయిన సామూహిక బాధ్యతగా తన విధ్యుక్త ధర్మాన్ని నిర్వర్తించే ఉత్సాహం ప్రతి పౌరునిలోనూ కలిగి ప్రముఖపాత్రను వహించాల్సి ఉంది.

"సమర్థవంతంగారూపొందించబడిన ప్రణాళికల ద్వారా, సంయుక్త కృషి ద్వారామాత్రమే దుర్మార్గమణడానికి యెదుర్కొనే పాత్రధారులకలుగుతాయి. విజయంసాధించడానికి యుద్ధరంగంలో పోరాడుతున్న సైనికులకుసహాయంగా అన్ని అంగాలలోనూ ఉత్పత్తులు అధికం కావాలి. ఈక్లిష్టపరిస్థితిని యెదుర్కొనడానికి ప్రజల దృఢ నిశ్చయం. సంయుక్తకృషి యేతో అవసరం. ఈ దృష్టితో నే రాష్ట్ర ప్రణాళికలను చూడాలి. ప్రణాళికలను అమలు జరిపే అన్ని స్థాయిలలోని ప్రజలు దేశభక్తి భావంతో తమకు నిర్దేశించబడిన పనులను నిర్వర్తించితేనే రాష్ట్ర ప్రణాళిక పునఃపరిశీలన ఉద్దేశ్యము నెరవేరుతుంది. స్వాతంత్ర్యపరిరక్షణకు దేశ సమగ్రతకూ జరిపే కృషికి మించినది మరేది లేదు.

దేశంలో జరుగుతున్న రక్షణ కృషి

జయప్రదమయ్యేటట్లు చూడాలని కాంగ్రెస్ వాదులకు శ్రీచవ్హాణ్ విజ్ఞప్తి

హైదరాబాదు, డిసెం 28

కాంగ్రెసు పార్టీ అధికారాన్నిస్వీకరించటంవల్లను, ప్రధాన రాజకీయ పక్షం కావటం వల్లను నేటి అవాంతర పరిస్థితులలో కాంగ్రెసువాదులు నిర్వహించ వలసిన బాధ్యతలు గురుతరమైనవని కాంగ్రెసు కార్యదర్శి శ్రీ జగన్నాథరావుచందర్ కి నిన్న ఇక్కడ చెప్పారు.

జంటనగరాలలో కాంగ్రెసు కార్యకర్తలసమావేశంలో ఆయన ప్రసంగిస్తూ రక్షణ అవసరాలకు అనుగుణముగా దేశంలో జరిగే కృషిలో కాంగ్రెసు వాదులు ప్రముఖ పాత్ర వహించాలన్నారు.

సైనికులను సమీకరించటమే రక్షణ చర్యలు కావని వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో పనిచేసే కార్మికులపై విజయం ఆధారపడివున్నదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. విలైవంత యెక్కువ పొదుపు చేసి అధికోత్పత్తి చేయవలసిన అవసరాన్ని ప్రజలకు కాంగ్రెసు కార్యకర్తలు వివరించాలని శ్రీ జగన్నాథరావు చందర్ కి చెప్పారు. భారత ప్రభుత్వం అవలంబిస్తున్న తటస్థ విధానం జయప్రదమైనదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారాయన.

ఆరోగ్యశాఖ సిబ్బందికి యూనిఫారములు

హైదరాబాదు, డిసెం 28

రాష్ట్ర ఆరోగ్యశాఖ ఉద్యోగస్తులందరికి ప్రతి సంవత్సరము రెండు దుస్తుల జతల సరఫరా చేయవలెనని ఉత్తర్వు నివ్వబడినదని ప్రజారోగ్య డైరెక్టరు డాక్టర్ గులాంఅహమ్మద్ ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యము, వైద్యఉద్యోగులసంఘ ప్రతినిధులకు నిన్నటిరోజున వెల్లడించారు. ప్రతినిధివర్గంలో సంఘ అధ్యక్షులు శ్రీ జి. వెంకటస్వామి, ఉస్మానియా అనుపత్రి ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు శ్రీ కె.యం. ఖాన్, రషీద్ పాల్గొన్నారు.

డాక్టర్ గులాం అహమ్మద్ జిల్లాలో పని చేయుచున్న ప్లేగు నిపుణులకు ప్రయాణభృతి సౌకర్యము కలుగచేయుటపరిశీలనలో ఉన్నదనిచెప్పారు తెలుకు 15 రూపాయల టి.ఎ.బిల్లులను చేయబడినదని తెలియుచున్నది.

బ్రిగేడియర్ హోషియార్ సింగ్ వ్యవహారం

న్యూఢిల్లీ, డిసెం 28

బ్రిగేడియార్ హోషియార్ సింగ్ లొంగిపోతున్న పరిస్థితుల్లో కాల్పు చంపబడలేదని చైనా రెడ్ క్రాస్ సంస్థ ఒక కేబుల్ ద్వారా భారత రెడ్‌క్రాస్ సంస్థకు తెలిపింది.

62 వ ఇండియన్ ఇన్‌ఫాంట్రీ బ్రిగేడ్ కమాండర్ బ్రిగేడియర్ మృత కళేబరాన్ని చైనా సైనికులు సమాధి చేసినట్లు శనివారం నాటి ఈ కేబుల్‌లో తెలుపబడింది.

చైనా సైనికులు అక్రమిత ప్రాంతాలను ఖాళీచేస్తూ పిలాంగ్ జోంగ్ టక్‌లాంగ్‌జోంగ్ ప్రాంతాలకు రాగా భారత సైనికులతోపాటు భారత సైనికుల శవాలు కూడా స్వాధీనంలో వున్నట్లుమన్ ఆశవాలలో బ్రిగేడియర్ హోషియార్ సింగ్ శవంకూడ వున్న విషయం విదితం జరిగిందని చైనా రెడ్‌క్రాస్ సంస్థ పంపిన కేబుల్‌లో ఉన్నట్లు సమాచారం వార్త సంస్థద్వారా తెలిసింది. బ్రిగేడియర్ హోషియార్ సింగ్ శవాన్ని గుర్తించి దానిని తంచియాపానినదిపై వున్న పుటంగ్ బ్రిడ్జికి ఉత్తరపు దిశన 20 మీటర్ల దూరంలో పాతిపెట్టటం జరిగిందట.

తేజ్‌పూర్ నుంచి యీ నెల 14 న అందిన వార్తలో బ్రిగేడియర్ హోషియార్ సింగ్‌ను చైనా సైనికులు గత నెల 27 న (యుద్ధవిరమణ చేసిన తిరోజులకు) ధరాంగ్‌జోంగ్ దాపుల లో కాల్పి చంపివేసి తెలుపబడినది. బ్రిగేడియర్ హోషియార్ సింగ్ ఆధ్వర్యంలో పనిచేయు 2 వందల మంది అధికారులలో కలిసి వెనుకకు తిరిగి వస్తుండగా మూడు ప్రక్కలనుంచి చైనా సైనికులు కాల్పులు జరిపారని తేజ్‌పూర్ వార్తలో పేర్కొనబడింది. తన మనుష్యులను రక్షించే సంకల్పంతో శ్రీ హోషియార్ సింగ్ శత్రువులకు వశం కావడానికి నిశ్చయించి తన రెండు చేతులను పైకెత్తి నప్పటికి చైనా అధికారి అతనిపై కాల్పులు జరిపాడని దానిలో వివరించబడింది.

మున్సిపల్ వాహనాల వినియోగం

నగరకార్పొరేషన్‌కు ప్రభుత్వ ఉత్తర్వులు

హైదరాబాదు, డిసెం 28

"మున్సిపల్ వాహనాల వినియోగం విషయములో రాష్ట్ర ప్రభుత్వము కొన్ని ఉత్తర్వులను పంపింది. కార్పొరేషన్‌కు అవసరమయ్యే వాహనాల కొరకు పెట్టేపరికాస్తులపైకమీషనర్ గాని ఆయన అనుమతి పొందినవారు గాని సమకూర్చేయాలని యీ వాహనాలు ఉపయోగించే అర్హత కలిగిన అధికార్లు వాటికి కావలసిన పెట్రోలు విషయములో పరిమితిని నిర్ణయించాలని ఉత్తర్వులలో తెలుపబడినది. పెట్రోలు వాడకానికి పెట్టిన పరిమితి మించి యెక్కువగా పెట్రోలువాడుకొనటం జరిగితే దానికి కమీషనర్ ప్రత్యేక అనుమతిపొందాలని ఉత్తర్వులలో పేర్కొనబడినది.

కంట్రాక్టు పద్ధతికి హమాలీల నిరసన

హైదరాబాదు, డిసెం 28

నిన్నటి రోజున నగరములో జరిగిన హమ్మాలీల సభలో ప్రస్తుతము అమలులో నున్న లేబర్ యూనియన్ పద్ధతికి బదులు కంట్రాక్టు పద్ధతి ప్రవేశపెట్టబడుటవలన హమాలీల ఆదాయములో 60 వ శాతము తగ్గుచున్నదని ఆందోళన వ్యక్తపరుపబడినది. జంటనగరములమంది అధిక సంఖ్యాకముగ హమాలీలు వచ్చి పాల్గొన్న ఈసభలో యూనియన్ నాయకులు శ్రీ యన్. రాయప్ప, సంఘ కార్యదర్శి శ్రీ కె. శాంప్ప, ఉపాధ్యక్షుడు శ్రీ కె. ఎం. ఖాన్, శ్రీ భీంసేన్ ప్రభృతులు ప్రసంగించారు. అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య యూనియన్ ఆహార శాఖ మంత్రి శ్రీ యన్. కె. పాటిల్, రేలు మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందాలకుకంట్రాక్టు పద్ధతిని విరమింపచేయుమని కోరుతూ అభ్యర్థనలు చేయబడ్డవి. రాష్ట్ర ఐ. ఎన్. టి. యు. సి. శాఖకూడ కేంద్ర ప్రభుత్వముతో యీవిషయము సంప్రదించుచున్నది.

గవర్నర్ పర్యటన

హైదరాబాదు, డిసెం 28

ఆంధ్రప్రదేశ్ గవర్నరు జనరల్ ఎస్.ఎం. శ్రీ నగేష్ డిసెంబరు 25వ తేదీన హైదరాబాదునుంచి అనంతపురము కు బైలుదేరి వెళ్లారు. అనంతపురంజిల్లా పర్యటన సందర్భంలో గవర్నరు కుడియాస్ సంచాయతీ సమితి కార్యాలయాన్ని, ఇంద్రావతి హైతెవల్ కాలువ శిబిరాన్ని, అయిల్ టెక్నలాజికల్ సంస్థను కూడా సందర్శించి డిసెంబరు 31వ తేదీన హైదరాబాదుకు తిరిగి వస్తారు.

చిత్రసమీక్ష:
సన్ ఆఫ్ ఇండియా

నేటి సాధారణ సినిమా ప్రేక్షకులకు ఏంకావాలో దృష్టిలో పెట్టుకొని వ్యవహరించినట్లు గమనించగలం. డాట్ డోట్ దృశ్యాలు పాప్యులర్ పాట్స్‌కాగల సాంగ్స్‌తో ఆకర్షకమైన పన్నివేశాలు సంఘటనలతో నిర్మింపబడిన చిత్రమిది. మహబూబ్ ప్రొడక్షన్స్ యొక్క చిత్రాలు హిందీ తలపతిత్రంగములోనే ప్రత్యేకమైన స్థానాన్నిచిత్రపటిత్రంపై మహబూబ్ దర్శకత్వపు ముద్రి కానిస్తుంది. ఈ టెక్నికలర్ ప్రింట్ గేవాకలర్ స్కోప్‌లో నిర్మించబడిన చిత్రం పాంతికంగా అత్యుత్తమంగాఉన్నది. జీవితములో క్రమశిక్షణ జాతీయతాముద్రి అవసరం, ప్రతి ఒక్కరిలక్ష్యం సమూహానికి ఉపయోగపడటం, దేశసేవ కావాలని అంతర్భూతంగా ఈచిత్రం సందేశాన్ని ఇస్తున్నది. భావిపౌరులగు బాలలు ఈ ఆదర్శాల అలవరచుకోవాలని సూచిస్తున్నది.

బొంబాయి నగరజీవితం దురభ్యాసాలకు లోనయిన పిల్లలజీవితం, పిక్ పాకెటింగ్, మద్యపానంలాంటి దుర్వసనాలవల్ల కలిగే ఫలితాలు పరిధంగా ఉంటాయో సన్ ఆఫ్ ఇండియాలో కనులకు కట్టినట్టుగా చూపబడినది. ఈ చిత్రంలో ప్రారంభంనుండి తుదివరకు బాలనటుడు సాజిద్ నటనా కౌశలం దోషరహితమవుతుంది. తండ్రి అయిష్టమయినా ప్రేమించిన యువకునిపెండ్లి చేసుకొన్న యువతి సందేశాదులు. భర్త ఒక రౌడీవలలో చిక్కుకొనడం, తుదకు భర్తను కుమారుని కలుసుకోవడం దుష్టుడు శిక్షింపబడటముతో కథ సుఖాంతంగా ముగింపబడుతుంది. సన్నివేశాలు అవసరమైన సంఘటనలు, ప్రేక్షకుల ఆకర్షింపగల నృత్యాలు ఈ చిత్రంలో బాగుగా ఉన్నాయి. నౌషాద్ సంగీతం బాగున్నది.

ఈచిత్రంలోని వస్తే, ముస్తేరాజా, దిల్ హై హిందుస్థానీ, జోలోమేరే సంగ్, "తైహిందీ, జై హిందీ", "తుంహరీ ఆజ్ మేరే నామ్ పే సర్మాతీహై అన్ని హాల్ పే ముఝే ఖుష్ హోనీ ఆతీహై" అనుపాటలు పేర్లు అమ్ముతూ పాడిన పాట ఎక్కువ ప్రచారము రంజకంగాగలవడంలో సందేహం లేదు.

రైనా భారత సరిహద్దుసమస్య పుస్తకంపై నిషేధం

న్యూఢిల్లీ, డిసెం 28

పెకింగ్‌లోని విదేశీ భాషల ప్రెస్ 1962 లో ప్రచురించిన రైనా భారత సరిహద్దు సమస్య అన్న పుస్తకాన్ని దేశ రక్షణ చట్టం క్రింద భారతప్రభుత్వం నిషేధిస్తూ ఒక ప్రకటన చేసింది. ఈ పుస్తకంలో అంశాలు భారతరక్షణ చట్టంలోని 85 వ రూల్‌కు వ్యతిరేకముగా వున్నాయన్న అభిప్రాయము ప్రకటనలో తెలుపబడినది.

రత్నగిరిజిల్లాలో హోంగార్డు మహిళా యూనిట్లు

రత్నగిరి, డిసెం 28

మహారాష్ట్రలోని రత్నగిరి